



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 18 జూలై 2025 15 పేజీలు




## బ్యాలెట్ బాక్సులు తెరుస్తే
# కాంగ్రెస్ గుండెలు అదరాలి

- స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిషానిర్దేశం
- సిరిసిల్ల నియోజకవర్గం లోని మండలాల బిఆర్ఎస్ నేతలతో సమావేశమైన కేటీఆర్
- ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ భయపడుతుందని వ్యాఖ్య
- అనుకోకుండా వచ్చిన అధికారంతో కాంగ్రెస్ వాళ్లు ఆగమై, ప్రజలను ఆగం చేస్తున్నారని ఆరోపించిన మాజీ మంత్రి.

2లో

సూర్య, రాజన్న సిరిసిల్ల

## మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో
# ఫుడ్ పాయిజన్

- 40 మంది విద్యార్థినులకు అస్వస్థత

2లో

సూర్య జగిత్యాల ప్రతినిధి



# చదువుకు పేదరికం అడ్డుకారాదు...!

- అంబేద్కర్ స్ఫూర్తితో రాణించండి
- సైకిళ్లతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం
- కేంద్ర హెూం‌శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య, హుజురాబాద్:**
ప్రజా సంగ్రామ యాత్రలో గ్రామాలలో పేదరికం వల్ల ఇబ్బందులు పడుతున్న పిల్లల బాధలను గమనించి పేదరికం చదువుకు అడ్డుకారాదని, వారిలో ఆత్మ వి శ్వాసం పెంపొందించే ఉద్దేశంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మిగతా 2లో)




# యువకుని దారుణ హత్య

**సూర్య ఎండపల్లి/వెల్గటూర్**
ఓ యువకుడి దారుణ హత్య ఉదాంతం వెల్గటూర్ మండల కేంద్రంలో స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది, స్థానికుల సమాచారం మేరకు మృతుడు మల్లేష్ అదే గ్రామానికి చెందిన యువతీతో గత సంవత్సరం నుంచి ప్రేమ సంబంధం కొనసాగిస్తున్నారు. ఈ విషయమై యువతి కుటుంబ సభ్యులు పలుమార్లు మల్లేష్‌ను హెచ్చరించిన ప్రేమ వ్యవహారంలో మార్పు రాలేదని ఈ నేపథ్యంలో గురువారం మల్లేష్ ను ప్రేమించిన యువతి బంధువులు అడ్డగించి తీవ్రంగా కొట్టి అనంతరం పాత వైన్ షాప్ వెనక ప్రాంతానికి తీసుకెళ్లి కత్తులతో పొడిచి హత మార్చినట్టు తెలుస్తుంది. హత్య అనంతరం మృత దేహాన్ని అక్కడే వదిలి (మిగతా 2లో)





## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి
# బండి సంజయ్‌కు సిట్ నోటీసులు

**సూర్య కరీంనగర్**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు సమయం ఇవ్వా లని సిట్ పోలీసులు కోరగా ఈనెల 24న విచారణకు సంసిద్ధత వ్యక్తం చేసినారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌస్ లో బండి సంజయ్ ను సిట్ అధికారులు విచారించనున్నారు.



# బ్యాలెట్ బాక్సులు తెరుస్తే కాంగ్రెస్ గుండెలు అదరాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్ బాక్సులు తెరిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెలు అదరాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలకు దిశానిర్దేశం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల నియోజకవర్గం లోని ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల బిఆర్ఎస్ నాయకులతో జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని విమర్శించారు. అనుకోకుండా వచ్చిన అధికారంతో కాంగ్రెస్ నాయకులు ఆగమైపోవడమే కాకుండా ప్రజలను కూడా ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ చేసిన సంక్షేమం కంటే రెండింతలు చేస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. 2001 నుండి సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదని, ఏ ఎన్నికైనా బిఆర్ఎస్ పార్టీదే విజయమని ఆయన గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఎంపీటీసీ,జెడ్పిటిసి సీట్లను బిఆర్ఎస్ అభ్యర్థులే కైవసం చేసుకునేలా కష్టపడాలని కేడర్ కు సూచించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఒక్క చుక్క మందు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా



తన గెలుపు సాధ్యమైందని అందుకు తాను చాలా గర్వపడుతున్నానని అన్నారు. ఇంతకాలం తన గెలుపుకు కృషి చేసిన బిఆర్ఎస్ నాయకుల గెలుపు కోసం తాను కృషి చేస్తానని మాట ఇచ్చారు. బిఆర్ఎస్ హయాంలో అనేక గ్రామపంచాయతీలకు మున్సిపాలిటీలకు జాతీయ స్థాయిలో అవార్డులు వస్తే కాంగ్రెస్ పార్టీ హయాంలో ఒక్క అవార్డు దిక్కు లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ పాలనపై విసుగు చెందారని కెసిఆర్ నాయకత్వం వైపై ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి కుర్చీ కోసం కొట్లాట జరుగుతోందని, ప్రజా సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. గతంలో ఈ సమయంలో సిరిసిల్ల మానేరు వాగు నిండా నీళ్లు ఉండేవని, కెసిఆర్ ఎంతో ముందు చూపుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం నీళ్లు లేక వాగులు, చెరువులు, కుంటలు వెలవెలబో తున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి పనికిమాలిన నాయకులు ఉంటారని తెలిస్తే ఆ రోజే బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రభుత్వాన్ని రీ కాల్ చేసే అవకాశం కల్పించే వారని కేటీఆర్ చురకలాంటించారు బనకచర్ల ప్రాజెక్టుపై సమావేశం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఆమోదం తెలిపిన వెంటనే చంద్రబాబు నాయుడు ప్రకటించారని, దీన్ని బట్టి గురువు శిష్యులు కూడబలుక్కొని తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ తెస్తామని కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీలను మోసం చేస్తున్నారన్న కేటీఆర్, కేంద్రంలో చట్టం చేస్తే తప్ప బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదన్నారు. స్థానిక ఎంపీ బండి సంజయ్ ప్రజలకు చేసిందేమి లేదని, కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడం మాత్రమే బండి సంజయ్ కి తెలుసునని విమర్శించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై నాయకులు ప్రజల తరపున కొట్లాడాలని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, పార్టీ సీనియర్ నాయకులు చీటీ నరసింహారావు చిక్కాల రామారావు బొల్లి రామ్మోహన్ తోపాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డుకారాదు...!

*(మొదటి పేజీ తరువాయి)*

మైదానంలో పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. హుజూరాబాద్ నియోజకవర్గం లోని 1037 మంది విద్యార్థులకు మోది కానుకగా వీటిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన ప్రజా సంగ్రామ యాత్ర అని అన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎంతో మంది పిల్లలు ఎండలో నడుస్తూ ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్న బాధాకరమైన దృశ్యాలను కళ్లారా చూశానని, దీనిని దృష్టిలో ఉంచుకునే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుకునే విద్యార్థులందరికి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల మొట్ట మొదటి ఇష్టమైన ఆస్తి సైకిల్, ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా, ఇది ప్రధాని నరేంద్ర మోదీ ఇస్తున్న గిఫ్ట్ అని, సద్వినియోగం చేసుకోండని, ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం గొప్ప కార్యాన్ని చేయాలని ప్రధాని మోదీ పదేపదే స్పూర్తిదాయకమైన సందేశం ఇస్తుంటారని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు 'మోదీ గిఫ్ట్' పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం అన్నారు. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్లలో సైకిళ్లను పంపిణీ జరిగిందని, కొన్ని సంస్థలు, దయార్థ హృదయులు ఇచ్చిన సీఎస్ఆర్ ఫండ్ తో 20 వేల సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేను పేదరికం నుండి వచ్చిన నాకు చిన్నప్పుడు సైకిల్ తొక్కాలనే కోరిక ఉండేది కాదని, కొనే స్తోమత లేకుండేదని, మా నాన్న పదేపదే అడిగితే 15 పైసలు ఇచ్చేవారని, ఆ పైసలతో గంట సేపు కిరాయికి సైకిల్ తీసుకుని తొక్కేవాడినని, అలా సైకిల్ పై నాకు మక్కువ ఉండేదని అన్నారు. పిల్లలకు సైకిల్ తొక్కడమన్న, సైకిల్ పై పాఠశాలకు వెళ్లడం అన్న ఎంతో ఇష్టమని అన్నారు. ఇయాళ నేను ఎంపిగా గెలిచానంటే 50 శాతం పిల్లలే కారణం అని, వాళ్లే నాకు ఓట్లేయించి గెలిపించారని ఆయన అన్నారు. యూపిఏ హయాంలో (2014-15 బడ్జెట్లో విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728?కోట్లు మాత్రమే కేటాయిస్తే, మోదీ ప్రభుత్వం 2025-26లో లక్షా 28 వేల 650?కోట్ల రూపాయలు కేటాయించిందని, మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8?లక్షల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశారని అన్నారు. విద్యా రంగ అభివృద్ధి కోసం భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు చేస్తుందని, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేశామన్నారు. కష్టపడి చదివి, కుటుంబం దేశం తల ఎత్తుకునేలా పేరు తెచ్చుకోవాలని అన్నారు. అంబేద్కర్ స్పూర్తిగా తీసుకొని గొప్ప వారిగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీ బాల్యంలో ఛాయ అమ్మి జీవించాలని, ఇప్పుడు ప్రధాని అయ్యాడని, అలా మేధావుల గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్కేజీ నుండి 6వ తరగతి వరకు ఒక స్కూల్ బ్యాగ్, వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు సైకిళ్ళు పంపిణీ చేసిన అనంతరం వారితో కొంతసేపు సైకిల్ తొక్కారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఈవోలు శ్రీరామ్ మొండయ్య, వాసంతి, హుజురాబాద్ ఆర్డిఓ కె. రమేష్ బాబు, తహశీల్దార్ కనకయ్య, కమిషనర్ సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భగీరథుడుకై బావుల్లో పూడిక తీతలు

**సూర్య, వీణవంక**

భూగర్భ జలాలు పడిపోవడంతో సాగునీటి కోసం అన్నదాతల కష్టాలు మొదలయ్యాయి. ఎండాకాలాన్ని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదు అవుతు ఒడడం, భారీ వర్షాలు లేకపోవడంతో కరీంనగర్ జిల్లాలో భూగర్భ జలాలు భారీగా పడిపోయాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ బావులలో పూడికతీత పనులు ముందట వేసుకున్నారు. మరింత లోతు బావులను తవ్వకుంటున్నారు. చాలా చోట్ల వరి నాట్లు పూర్తి కావడంతో నీరు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడడంతో సాగునీటి కోసం రైతులు పూడికతీత పనులు చేస్తున్నారు.





# మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఫుడ్ పాయిజన్తో 40 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. 80 మంది విద్యార్థినులు బుధవారం రాత్రి చికెన్ తో భోజనం చేయగా తెల్లవారే సరికి 40 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. వీరిని చికిత్స నిమిత్తం జగిత్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. గురుకుల పాఠశాలను జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్ పరిశీలించి ఆర్ బి ఎస్ కె టీం తో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చికెన్ లో మోతాదును మించి మసాలాలు వేయడం వల్ల విద్యార్థినులకు కడుపు నొప్పి, అజీర్తి, వాంతులు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. వంట చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి సిబ్బందికి వివరించారు. వారి వెంట ఉప వైద్యాధికారి డా శ్రీనివాస్, కల్లెడ పిహెచ్సి వైద్యాధికారిని డా. సౌజన్య, డిపిఓ రవీందర్ ఉన్నారు.

**మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థినులకు ధైర్యం చెప్పిన కలెక్టర్**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. .విద్యార్థినుల ఆరోగ్యంపై డాక్టర్లతో మాట్లాడిన అనంతరం, చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి ఎలాంటి అపాయం లేదని, ఆరోగ్యంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని అధికారులకు సూచించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ రావు తదితరులు ఉన్నారు.

# యువకుని దారుణ హత్య

*(మొదటి పేజీ తరువాయి)*

వారు పరారైనట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి,కాగా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు

# బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే లక్ష్యం

**సూర్య, వీణవంక**

బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే వాయిస్-4 సంస్థ లక్ష్యమని ఫీల్డ్ కో ఆర్డినేటర్ కెవన్ పోన్సి తెలిపారు. పిఎంశ్రీ టిజిఎంఎస్ ఘన్ముకుల, వీణవంక పాఠశాలలో వాయిస్-4 సంస్థ ఫౌండర్ అనూష భరద్వాజ్ ఆధ్వర్యంలో హర్ వాయిస్ పరిచేయ్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10 నుండి 19వ తేది వరకు 7, 8, 9 తరగతుల 110 మంది బాలికలకు మెలుకువలు, నడవడిక, సమాజంలో ఏ విధంగా ఉండాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫీల్డ్ కో ఆర్డినేటర్ పొన్సి తెలిపారు. మనల్ని మనం ఎలా రక్షించుకోవాలని, మేధాశక్తిని ఏ విధంగా మెరుగుపరుచుకోవాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో బాలికలు ముందంజలో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాయిస్-4 సంస్థ అనేక రూపాలలో కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు ఫీల్డ్ కో ఆర్డినేటర్ పొన్సి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 18 జూలై 2025


# మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం

## - మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో విప్ ఆది

**సూర్య, వేములవాడ**



మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, మహిళలు ఆర్థిక అభి వృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేముల వాడ పట్టణంలో డిఆర్డిఏ, షేర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజి, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యుల కు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలు గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామ ని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తు న్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నామని అన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఐకెపి నుండి గత సీజన్ లో 63 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 177 కోట్ల విలువగల 763877 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలుకే చేయడం జరిగిందని తద్వారా జిల్లా మహిళా సమైక్య సంఘాలకు 17 లక్షల,48 గ్రామ ఐక్య సంఘాలకు 1 కోటి 55 లక్షల కమీషన్ రావడం జరిగిందని తెలిపారు. వేముల వాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో అయ్యప్ప, శ్రీ ఆదర్శ గ్రామ సంఘాలకు సంబంధించి నాలుగు ఎకరాల భూమిలో నాలుగు కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపా దనలు సిద్ధం చేసినట్లు పేర్కొ న్నారు. 36 లక్షలతో మహిళా సమైక్య సంఘానికి ఆర్టీసి బస్సు కొనుగోలు చేసి అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదవశా త్తు ఎవరైనా సంఘ సభ్యులు చని పోతే వర్ తీసుకున్న రుణం మాఫీ తో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లిం చడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు వేములవాడ నియోజకవర్గంలో 37 మందికి 40.43 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొ న్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వానికి ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, కచకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు,అన్ని మండల ఏపీఎంలు, మహిళా సమైక్య సంఘ అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో మంచి ఆదాయం...

## - ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ - మర్లపేట గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను పరిశీలన


**సూర్య, బోయినపల్లి**



రైతులు ఆయిల్ పామ్ సాగు ద్వారా ఏడాదికి లక్షా యాభై వేల రూపాయల వరకు నికర ఆదాయం పొందవచ్చని ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి. శేఖర్ తెలిపారు. బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను ఆయన సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. ఈ పంటతో మంచి ఆదాయం పొందవచ్చు. ప్రతి రైతుకు కేవలం రూ.20కే మొక్కలు అందుబాటు లో ఉన్నాయి. ఎకరాకు రూ.4,200 వరకు సబ్సిడీ మంజూరవుతోంది" అని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై కూడా విస్తృత రాయి తీలు అందుతున్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల కు 100 శాతం, బీసీ మరియు చిన్నకారు రైతుల కు 90 శాతం, ఓసీలకు 80 శాతం సబ్సిడీ లభించనుందని చెప్పారు."మన జిల్లాలో నీటి వనరులు, నేల తేమ అందుబాటులో ఉన్నాయి. ఆయిల్ పామ్ పంటకు ఇవి అనుకూలంగా ఉంటాయి. కాబట్టి రైతులు ముందుకు వచ్చి ఈ సాగు చేపట్టాలి" అని శేఖర్ రైతులకు పిలుపుని చ్చారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి లత మాట్లాడుతూ మన జిల్లాకు ఈ సంవత్సరం ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం 2000 ఎకరాలు, అయితే ఇప్పటికే పెద్ద ఎత్తున రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఉద్యాన, పట్టు పరి శ్రమ అధికారి లోకేష్, గోవర్ధన్, ఏఓ ప్రణీత, ఫ్రీ యూనిక్ కంపెనీ జిల్లా మేనేజర్ ప్రేమ్ సాయి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఏఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సభ్యులకు కర్షక మిత్ర రుణాలు అందజేత

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట ప్యాక్స్13 మంది రైతు సభ్యులకు కర్షక మిత్ర కింద రుణా ల రూ.86 లక్షల చెక్కును ప్యాక్స్ ఇంచార్జి చైర్మన్ గొడుగు తిరుపతి చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్వల్ప కాలిక రుణాలను సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందా లన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గజ్జల సత్తయ్య, సీఈవో చిట్టి రవీందర్ రెడ్డి, రైతు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఇల్లంతకుంట పోలీసులు విస్తృత తనిఖీలు

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని కందికట్కూరు గ్రామ శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో విస్తృతం గా పోలీసులు తనిఖీలు గురువారం చేపట్టారు. వాహ నాల నెంబర్ ప్లేట్స్, ధ్రువీకర ణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురై కుటుంబాన్ని అప్పుల పాలు చేయొద్దని సూచించారు. తల్లీ దండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వొద్దని అన్నారు. కేసులు తప్పవని హెచ్చరించారు.

# నేటి నుండి ఉజ్జయిని మహాకాళీ ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు

## - 20వ తేదీ ఆదివారం రోజున అమ్మవారికి ఘనంగా బోనాల సమర్పణ

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి సమీ పంలో కొలువైన శ్రీ ఉజ్జయిని మహా కాళీ ఆలయ 14వ వార్షికోత్సవ వేడు కలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అమ్మవారికి విశేష అభిషేకం, పుష్పాభిషేకాలు చేయనున్నట్లు తెలిపారు. 19వ తేదీ శనివారం శాఖాఅంబరి అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. 20వ తేదీ ఆదివారం అమ్మ వారికి ఘనంగా బొనాలు మొక్కులు చెల్లించి, సాయంత్రం గొర్రె పోతుల పలహార బండి, పోతురాజుల విన్యాసాలతో, మహిళా కళాకారులతో డప్పు చపుల్ల మధ్య పట్టణ పుర వీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర జరపను న్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# వరుణిడి కరుణ కోసం ప్రత్యేక పూజలు

## - వానలు పడేందుకు కప్ప తల్లి ఆటలు

## - అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో

**సూర్య, బోయినపల్లి**



జూలై మూడవ వారంలో కూడా వర్షాలు కురియడం లేదు. వర్షాల కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. తొలకరి పలకరించినా..తరువాత వర్షాలు ముఖం చాటేశాయి. తడగొండలో గురువారం అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో రైతులు వరుణుడికి జలభి షేకం చేశారు. పిల్ల లు, పెద్దలు కలిసి గ్రామాల్లో కప్ప తల్లి ఆట ఆడుతూ పాడుతూ వర్షాలు సమృద్ధిగా కురువాలని గ్రామ దేవత పోచమ్మ ఆలయం నుండి గ్రామంలో దేవాలయాలో కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ కుల సంఘలు,పెద్దలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉప సర్పంచ్లు, మాజీ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు,యువకులు పాల్గొన్నారు.

# మహానంది అవార్డు గ్రహితలకు ఆత్మీయ సన్మానం..

## - మల్లేశం యాదవ్ సంతోష్ చారిలను సన్మానించిన డా. సత్యనారాయణ

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన యువరైతు మహానంది అవార్డు గ్రహీత బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రా నికి చెందిన వడ్రంగి శిల్పి చేపూరి సంతోష్ చారిలను సీనియర్ వైద్యు లు డా.సత్యనారాయణ గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. మల్లేశం యాదవ్ ఆధునిక పద్ధతు లతో వ్యవసాయం చేస్తూ రాణిస్తున్నాడు. సంతోష్ చారి శిల్పకళ నైపుణ్యం తో మహనీయుల చిత్రాలు చెక్కుతూ అబ్బురపరుస్తున్నాడు. ఇటీవల తెలుగు వెలుగు జాతీయ సాహితీ సంస్థ హైదరాబాదులో త్యాగరాయ గాన కళావే దికలో ఈ అవార్డులను మల్లేశం యాదవ్ సంతోష్ చారీలు అందుకున్నారు. దింతో మండల కేంద్రానికి చెందిన సీనియర్ వైద్యుడు డా.సత్యనారాయణ మల్లేశం సంతోష్ చారిలను ఘనంగా ఆత్మీయంగా సన్మానించారు.

# వీర్నపల్లి అక్రమ మట్టి తవ్వకాలు

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం అడవిపందిర గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రెండు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపా రు. గ్రామ శివారులో బానోతు సంతోష్, భూక్య రాజు, నరహరి,వినోద్ మైనింగ్ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేస్తున్నారన్నారు. సమాచారం అందుకున్న ఎస్సై నలుగురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు ఒక జేసీబీ, ట్రాక్టర్ను సీజ్ చేశారు.

# ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువే...

**- ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి - లేకుంటే రైతుల పక్షాన బి.ఆర్.ఎస్ ఉద్యమిస్తుంది**

**- జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంత**

**సూర్య, రాయికల్**

ప్రస్తుత దుర్భర పరిస్థితి చూస్తే కాలం కాటేసిన కరువులా లేదని,ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెచ్చిన కరువేనని జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆరోపించారు. జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ కు నీళ్లు విడుదల చేయాలనీ కోరుతూ,అల్లీపూర్ ఎస్సారెస్పీ కెనాల్ వద్ద రైతులతో కలిసి పెద్దమ్మ తల్లి ఆలయం సమీపంలో నిరసన తెలియజేశారు. ముక్కోటి దేవుళ్లపై ప్రమాణాలు చేసి,అబద్దపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డికీ జ్ఞానోదయం కలిగి,హామీలు అమలు చేసేలా బుద్ధిని ప్రసాధించాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు నాయకులు తెలిపారు.అనంతరం దావ వసంత మాట్లాడుతూ రైతుల గోస చూడ లేక, రైతుల ఆవేదనను ప్రభుత్వంకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఇక్కడికి వచ్చి, రైతులతో కలిసి నిరసన చేపట్టడం జరిగిందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి గద్దెనెక్కిన 20 నెలల పాలనలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆరెస్,కేసీఆర్ హయాంలో కెనాల్ లు,చెరువులు,కుంటలు జలకళతో నిండి ఉండేవని,చెరువులు మత్తళ్లు దుంకిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కెనాల్‌లో నీళ్ళివ్వ



లేక, రైతుల కళ్ళలో నుండి కన్నీళ్లు తెప్పించే విధంగా పాలన సాగిస్తున్నారన్నారు.గతంలో మేనిఫెస్టో లో పెట్టిన వాటినే కాకుండా,ఇవ్వని హామీలను సైతం అమలు చేసి సమగ్ర రైతు అభివృద్ధి కీ కేసీఆర్ బాటలు వేసి రైతు బాంధవుడిగా కీర్తించబడ్డారన్నారు.పదేళ్ల బిఆరెస్ పాలనలో వ్యవసాయాన్ని పండగ చేసిన పరిస్థితి ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయంను దండగ అనే పరిస్థితికీ తీసుకువచ్చిందని ఆరోపించారు.కేసీఆర్ పై ఆయన కుటుంబ సభ్యులపై కక్ష్యగట్టి, కాళేశ్వరంపై నిందలు మోపి,రైతులకు శాపంగా మార్చారని విమర్శించారు.రైతుల పరిస్థితి పై కాంగ్రెస్ నాయకులు గానీ, అభివృద్ధి కోసం గులాబీ కండువా వదిలేసి,కాంగ్రెస్ పంచేన చేరిన నాయకులు ఎక్కడున్నారనీ ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన భరోసాపై సంబరాలు చేసుకోవడం విడ్డురంగా ఉందని, సంబరాలు చేసుకునే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.కేసీఆర్ తెలంగాణ బాగుకోసం ఒక లక్ష్యంతో పని చేస్తే,సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్,ఆయన కుటుంబ సభ్యులపై కక్ష్యసాధింపు కై పని చేస్తున్నారని దుయ్యబట్టారు.ప్రజల ఓట్లతో గెలిచిన పాలకుల పనితీరును తెలంగాణ సమాజం గమనించాలని విజ్ఞప్తి చేశారు.రైతులను ఆదుకునేందుకు తక్షణమే ఎస్సారెస్పీ నీటిని విడుదల చెయ్యాలని,లేని పక్షంలో రైతులతో కలిసి నీటీ విడుదలకు బిఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్,కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ ఉదయశ్రీ,మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు,మండల,పట్టణ ప్రధాన కార్యదర్శులు కొండపల్కుల రత్నాకర్ రావు,మహేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయికుమార్,కన్నక మహేందర్ నాయకులు అనుమల్ల మహేష్,జానా గంగాధర్,రాచమడుగు సాగర్ రావు,శ్రీ రాముల సత్యనారాయణ,కమాలకర్ రావు,పడాల సత్యం, ప్రశాంత్ రావు,అభికృష్ణ,సుతారి తిరుపతి,హరికృష్ణ,జలపతి రెడ్డి, గంగారెడ్డి,లక్ష్మణ్,రాజిరెడ్డి, సంజీవరెడ్డి,చంద్రయ్య,అశోక్,కుమార్, మోహిద్, నరేష్ గౌడ్,ఆశాలు, లింగారెడ్డి,నర్సయ్య, గంగమల్లు, నరేష్, ఎర్రయ్య, బక్కన్న, చిన్న పోచాలు, సోమయ్య,రాజు, రాము రైతులు పాల్గొన్నారు.

# విద్యారంగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రజినీకాంత్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యారంగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్ అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి అని గురువారం ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినక విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు అని ఆరోపించారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు



రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుంది తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలి బకాయిలు విడుదల కాకడకపోవడం వల్ల బడ్జెట్ కళాశాలలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేని దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది విద్యను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని మండిపడ్డారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టులు భర్తీ చేయాలి మౌలిక వసతులు కల్పించాలి అన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ చందు, రాకేష్, చంటి, నిఖిల్, అనూష, ప్రవలిక తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో గోరింటాకు సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గురువారం ఆషాడ మాసపు గోరింటాకు సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న గోరింటాకు మొక్కల నుండి గోరింటాకు సేకరించి విద్యార్థినిలు దాన్ని మెత్తగా రుబ్బి చేతులకు అలంకరించుకున్నారు.ఈ సంబరాలు ఎన్ఎస్ఎస్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ చంద్రయ్య మాట్లాడుతూ అనాదిగా అన్ని మతాలవారు గోరింటాకును ఏదో ఒక సందర్భంలో ఆచారంగా వాడుతున్నట్లు తెలిపారు. గోరింటాకు వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు.హెల్త్ క్లబ్ కో - ఆర్డినేటర్ నీరజ మాట్లాడుతూ గోరింటాకు వర్షాకాలంలో సంభవించే అనేక బ్యాక్టీరియా ఫంగల్ వల్ల కలిగే చర్మవ్యాధుల నుండి ఉపశమనాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. చుండ్రు నివారణకు, జుట్టు పెరుగుదలకు,బాల నెరుపు నివారించడానికి ఉపయోగపడుతుందన్నారు. గోరింటాకు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని వెల్లడించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం గోరింటాకును చేతులకు అలంకరించుకొని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్ సంగీతారాణి, డి సుజాత ,వాసవి, వరప్రసాద్, జమున, జోత్స్న, సునీత,వీణ, రశ్మిత, ఇర్ఫానా, యాస్మిన్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా సురక్షిత ప్రయాణం అనే కార్యక్రమం చేపట్టారు. అందులో బాగంగా జగిత్యాల పట్టణం లోని నటరాజ్ థియేటర్ రోడ్డు నుండి వాహనాలు వచ్చి నేషనల్ హైవేని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పెరుక కరుణాకర్ ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ చర్య వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడంలో కృషి చేయాలని టౌన్ సిఐ కరుణాకర్ సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో ఓదెల రామకృష్ణ

**సూర్య కోరుట్ల రూరల్**



మాదాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ను ఎంపీడీవో పరిశీలించారు లబ్ధిదారులు త్వరత్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు వన మహోత్సవంలో పాల్గొన్న ఎంపీడీవో వోదెల రామకృష్ణ, వేగంగా ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు,ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు సూచించడమైనది. అనంతరము వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి అపర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమైన నర్సయ్యకు సన్మానం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల నర్సయ్య జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సేషన్స్ జడ్జ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మొట్టమొదటి సరిగా ఇటిక్యాలకు వచ్చిన సందర్భంగా గ్రామ సేవా సమితి సభ్యులు,అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో నర్సయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తి నరసయ్య అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కావడం గ్రామానికి ఎంతో గర్వకారణమని కొనియాడారు. అలాగే ఆయన మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు,అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామ సీనియర్ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బతికపల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరము

**సూర్య పెగడపల్లి**



మండలంలోని బతక పల్లి గ్రామంలో గురువారం ఉచిత ఆరోగ్యవైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎన్ శ్రీనివాస్ పాల్గొని, ఆరోగ్య వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ బిపి, షుగర్, హేపటైటిస్, హెచ్ఐవి పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేష్, అనూష వైద్య సిబ్బంది జయశీల, కల్పన, రాజు, తిరుపతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 18 జూలై 2025



### సింగరేణి బొగ్గు బావుల ప్రాంతాలు

# పచ్చదనంతో కనువిందు చేయనున్నాయి

## - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య- గోదావరిఖని**



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సింగరేణి బొగ్గు బావుల ప్రాంతాలు పచ్చదనంతో ప్రజలను కనువిందు చేయనున్నట్లు స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం సింగరేణి కాలరీస్ పరిధిలోని రామగుండం-1 ఏరియా అధ్వర్యంలో ఇక్కడి జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఓబీ డంప్ పైన వనమహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్, ఆర్జీ-1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్ హాజరై పర్యావరణ ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో రామగుండం ఏరియా-1 అధ్వర్యంలో ప్రస్తుత వర్షాకాలం లోగా మొత్తం 4 లక్షల మొక్కలను నాటలని లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఓబీ డంప్ పైన 1000 మొక్కలను సామూహికంగా నాటడం జరిగిందని తెలిపారు. ఇదే ఓబీ డంప్ పై సుమారు 110 హెక్టార్లలో మొత్తం 1,60,000 మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని, భవిష్యత్తులో అధిక ఉష్ణోగ్రతలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు ఈ మొక్కలు దోహద పడుతాయని అన్నారు. రామగుండం ప్రాంతం సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్, సిమెంట్ కార్మాగారం లాంటి పరిశ్రమలతో నిండి ఉందని, ఆ పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం నుండి రక్షణగా ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని కోరారు. గోదావరిఖని పట్టణ అభివృద్ధి కోసం అనేక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని, రాబోయే రోజులలో గోదావరిఖని పట్టణాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రామగుండం ప్రాంతాన్ని పచ్చదనం పెంపొందించే మంచి వాతావరాన్ని ఏర్పడే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎందుకు ప్రజలు సహకరించాలని రాజ్ ఠాకూర్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామీ, బొంతల రాజేష్, దీటి బాలరాజు, పొలసాని శ్రీనివాస్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, కొలిపాక సుజాత, పాతపల్లి ఎల్లయ్య, అధికారులు ఎస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్, సిఎంఒఐ ప్రతినిధి మేల్లెష్, ఎ.ఐ.టి.యుసి నాయకులు మధన మహేష్, ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్, డీజీఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, డి.జిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వరప్రసాద్, ఏరియా ఇంజనీరు పి.రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, పోనోగోటి శ్రీనివాస్, వేణు, హనుమంత రావు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పీఆర్ఓకు జర్నలిజంలో డాక్టరేట్ ప్రదానం

## - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరణ
## - అభినందనలు తెలిపిన సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి(పీఆర్ఓ)గా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం నిజామాబాద్ లోని తెలంగాణ యూనివర్సిటీ లో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సిలర్ జిష్ణు దేవ్ వర్మ నుంచి డాక్టరేట్ సర్టిఫికెట్‌ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు. 'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ' అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్ ను బహూకరించారు. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలి చారు. దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబహుళ్యం లోకి తీసుకెళ్లడం లో, సామాన్యుల భావ వ్యక్తీకర ణకు సోషల్ మీడియా దోహద పడింది. తెలం గాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించింది అని వివరిస్తూ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఇప్పటి వరకు సింగరేణి ఉద్యో గుల్లో పీహెచ్‌డీ సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పీహెచ్‌డీ సాధించడం పై చైర్మన్ & ఎండీ నేనావత్ బలరాం నాయక్ తన అభినందనలు తెలిపారు. వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇస్తుందన్నారు. తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు. అలాగే ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, జీఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు తమ అభినందనలు తెలిపారు.





## శ్రీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**





మండలంలోని బ్రాహ్మణపల్లిలో గల శ్రీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బోనాలు తీసుకొని పోచమ్మ దేవాలయంకు వెళ్లి మొక్కలు చెల్లించుకున్నారు. పిల్లలు పోతారాజుల వేశాధారణ చేసుకొని నృత్యాలు చేస్తూ విద్యార్థులు డాన్స్‌లు చేస్తూ గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఆదర్శ పాఠశాల కరెస్పాండంట్ చిప్ప భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండగ ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించామని తెలిపారు. అలాగే ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకోవడం జరుగుతుందని, వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పోతరాజు విన్యాసాలు గ్రామ ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం చిప్ప సుజాత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## తపాలాలో 2.0 నూతన సాంకేతికత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తపాలా శాఖ నిర్వహణలో ఆధునీకరణ దిశగా మార్పులు తీసుకొస్తున్నారు. పోస్టల్ రంగంలో సురక్షితమైన సేవల కోసం ఆధునాతన సాంకేతిక విధానం అమలుకు రంగం సిద్ధం చేశారు. తపాలా కార్యాలయల పనితీరు మెరుగుపరిచేందుకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0తో అనేక రకాల సేవలను ఇంటి నుండే సెల్ఫోన్ ద్వారా సౌలభ్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పెద్దపల్లి డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ బి.నంద తెలిపారు. ఈ క్రమంలో ఈ నూతన టెక్నాలజీని పెద్దపల్లి జిల్లాలోని అన్ని తపాలా కార్యాలయాల్లో జులై 22వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కొత్త సాంకేతిక విధానాన్ని ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈనెల 18 నుండి 21 వరకు సేవలు నిలిపివేయబడతాయ న్నారు. నూతన సాంకేతికతకు సంబంధించి పెద్దపల్లి డివిజన్‌లో 2 హెడ్ పోస్ట్ ఆఫీసులు, 41 సబ్ పోస్ట్ ఆఫీసులు, 332 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఖాతాదారులు గుర్తించాలని అన్ని సేవలు 22వ తేదీన పున ప్రారంభమవుతాయని వివరించారు.

## మహిళా సంఘాలకు రూ 78,69,884 వడ్డీ మాఫీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని 924 మహిళా శక్తి సంఘాల గాను 736 సంఘాలు బ్యాంకుల్లో రుణాలు తీసుకోగా మహిళా సంఘాలకు రూపాయలు 78 ,69,884 వడ్డీ మాఫీ వచ్చిందని ఏపిఎం కనుకయ్య తెలిపారు. 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2024 సంవత్సరం వరకు తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ రావడం జరిగిందన్నారు. ఈ వడ్డీ మాఫి గత సంవత్సర ఏప్రిల్‌లో రూపాయలు 13,58,268 మేలో13,63,453, జూన్‌లో 13,36,605, జూలైలో 12,48,780, ఆగస్టులో12,45,7890, సెప్టెంబర్ లో13,11,291, గత సంవత్సరం ఈ ఆరు నెలల కాలంలో మొత్తం రూపాయలు 78,69,884 ప్రభుత్వం వడ్డీ మాఫీ చేసిందని ఏపిఎం తెలిపారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన తాండ్ర సదానందం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శిగా మూడవసారి తాండ్ర సదానందం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధినాయకత్వం, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను స్వీకరించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన తాండ్ర సదానందం శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి న్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొయిరి భూమయ్య, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం అంజనేయులు, న్యాయవాదులు దివాకర్ రావు, భూసారపు బాలకిషన్ ప్రసాద్, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, చీకటి సంతోష్ కుమార్, ఆవుల శివ కృష్ణ, అంబాల నర్సయ్య, స్నేహతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చెయ్యడమే ప్రభుత్వ లక్ష్యం

## - మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరినీ కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం కురిక్యాల శుభ మస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురువారం హాజరైన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ క్రింద 328 మహిళ సంఘాలకు రూ. 38.20 కోట్లు, 5273 సంఘాలకు రూ. 6.92 కోట్లు, ఆరుగురు సభ్యులకు ప్రమాద బీమా క్రింద రూ.60 లక్షలు, 54 మంది సభ్యులకు లోన్ బీమా క్రింద రూ. 48.52 కోట్లు. స్టిచ్చింగ్ స్కూల్ యూనిఫామ్ కు రూ. 20.83 లక్షలు. ఐదు మండల సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు 1.54 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు.



ఈసందర్భంగా మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని, మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఐకెపి సెంటర్లు ఇలా ఏ అవకాశం ఇచ్చిన అద్భుతంగా చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. దేశ జనాభాలో 50 శాతం గా ఉన్న మహిళలే కేంద్రంగా ప్రభుత్వం పథకాల రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి పథకంతో 2వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 5వందల రూపాయలకే సిలిండర్ ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. 10 ఏళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించామన్నారు. ఈ ఏడాది అర్హులైన కొంత మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరి చేశామని రానున్న మూడున్నర ఏళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కట్టిచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో చొప్పదండి, గంగాధర, రామడుగు, బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు కొత్తూరు మహేష్, జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, బొమ్మరవేణి తిరుమల తిరుపతి, బోయిని ఎల్లేష్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని సీఎంకి వినతి

**సూర్య,రాయికల్**



అపార్ ఐడిల జనరేషన్ నేపథ్యంలో విద్యార్థుల పేర్లు, పుట్టిన తేదిలు మార్పులు చేర్పులకు ప్రభుత్వం అనుమతించడంతో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల అభీష్టం మేరకు వివరాల అప్ డేట్‌కై సంబంధించిన రికార్డుల దృవీకరణ పత్రాలు సంబంధిత మండల, జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా యస్.యస్.సి బోర్డు హైదరాబాద్‌కు పంపించారనీ టి.వై.ఎం.ఎస్.ఈ.యు. రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. కాగా కొందరివి అప్ డేట్ కావడం, మరి కొందరివి కాకపోవడంతో పదవ తరగతి పాసైన విద్యార్థుల ఆన్ లైన్ మెమోలో పాత పుట్టిన తేదిలు రావడంతో, వారు ఇంటర్ తదితర పైచదువుల అడ్మీషన్‌లో సమస్యలు తలెత్తుతున్నాయనీ, ఇట్టి విషయమై సంఘ పక్షాన గత జూన్ నెలలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మేయిల్ ద్వారా వినతి సమర్పించినప్పటికిని ప్రస్తుతం వరకు ఎలాంటి పురోగతి లేకపోవడంతో, ముఖ్యమంత్రికి అట్టి కాపీలను మరొక సారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యశాఖకు మేయిల్, రిజిష్టర్ పోస్ట్ ద్వారా వినతిపత్రం పంపినట్లు, విద్యార్థులకు తక్షణ న్యాయం చేయాలని టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ పక్షాన కోరినట్లు ఆయన తెలిపారు.

## ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా పదవీ బాధ్యతల స్వీకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతి గా నియమితులైన సి.జె.సురేఖ గురువారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు. వారు భూపాలపల్లి ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతి గా పనిచేసి ఆర్.జీ-3 ఏరియాకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి పనులకై..... కేంద్ర మంత్రిని కలిసిన మండల బిజెపి నేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి మండల సీనియర్ నేత ఉడుత కుమార్ తమ గ్రామ నేతలతో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమక్షంలో గురువారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను హుజురాబాద్ పట్టణంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన కు పలు గ్రామాభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు కుమార్ తెలిపారు. ఆయన వెంట బూత్ అధ్యక్షుడు దాచారపు ఓదెలు, నేతలు కారుపాకల శ్రీకాంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతునికి నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామానికి చెందిన బోయిని దివాకర్ గుండెపోటుతో మరణించినందున వారి మృతదేహాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ చూసి ఆ కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపినారు. నిరుపేద దళిత కుటుంబం కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరడం జరిగింది. బీజేవైఎం మండల అధ్యక్షుడు అరుణ్, బిజెపి నాయకులు రాజు, పుల్లెల రాము, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, గుడి చైర్మన్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో చోటు చేసుకుంది. కూనారం గ్రామానికి చెందిన పులిపాక సంపత్ (32) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంపత్ కునారం గ్రామానికి చెందిన రాజేశ్వరిని పెళ్లి చేసుకుని తన భార్య తో కలిసి ప్రస్తుతం కునారంలో జీవిస్తున్నాడు. సంపత్ భార్య రాజేశ్వరి గ్రామపంచాయతీలో పని చేస్తుంది, సంపత్ మద్యం సేవించడంతో ఇంటి వద్ద భార్యాభర్తలకు తరచూ గొడవలు జరుగుతాయని తెలిసింది, గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. సంపత్ మృతి అనుమానస్పదంగా ఉంది. సంపత్ స్వగ్రామము కమాన్ మండలం రొంపికుంట గ్రామం. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఇంతవరకు మాకు ఫిర్యాదు అందలేదని తెలిపారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తేలనున్నాయి.

## అల్ఫోర్స్ విద్యార్థులకి చెస్ టోర్నీలో పతకాల వర్షం

**సూర్య కరీంనగర్**



ఇటీవల కరీంనగర్ శివారులో జరిగిన మూడవ ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చెస్ క్రీడ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, సృజనాత్మకత పెంపుదలకు దోహదపడుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో విద్యార్థులు అయాన్ (5వ తరగతి), ప్రణవ్ ఆదిత్య (9వ), శివనామ శ్రగ్న(6వ), శ్రీతన్ (3వ), షయాన్ ఖాన్ (9వ), విహాన్ నాయక్ (5వ), రుద్రాన్స్(5వ), రావిక్ (6వ), సహ్నాయా (3వ) పతకాలు సాధించినారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు, అర్హత పత్రాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వార్థంతోనే పార్టీకి రాజీనామా

**సూర్య, వీణవంక**

పార్టీ ద్వారా లబ్ది పొంది స్వార్థం కోసమే బిజెపికి గౌతంరెడ్డి రాజీనామా చేశాడని బిజెపి మండల మాజీ అధ్యక్షులు మామిడి ఆదిరెడ్డి అన్నారు. ఎన్నికల ముందు వచ్చిన గౌతమ్ రెడ్డి తన స్వార్థం కోసం పార్టీలో ఉన్నాడు తప్ప అతని వల్ల పార్టీకి ఎలాంటి లాభం జరగలేదని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో వేగం పెంచాలి

**- జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్**

**సూర్య, సారంగాపూర్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనుల్లో వేగం పెంచే విధంగా చర్య లు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ పంచాయతి కార్యదర్శులను ఆదేశిం చారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాబడిన ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇంది రమ్మ ఇండ్ల కమిటీల ద్వారా మంజూరి పత్రాలను అందించాలని కార్య దర్శులకు సూచించారు. మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు 45 రోజుల్లోగా గృహ నిర్మాణ పనులు ప్రారంభించి సంవత్సరంలోపు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా లబ్ధిదారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గ్రామాల్లో శానిటేషన్ ఇబ్బందులు లేకుండా గ్రామపంచా యతీ సిబ్బందితో ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకా పెట్టవలసినటువంటి మొక్కలను వెంటనే పెట్టించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎంపీ ఓ సలీం, ఏపీవో శ్రీలత, ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొండ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని కొండ పోచమ్మ ఆలయ పునర్నినిర్మాణానికి మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నరసింహం ఆలయ కమిటీ సభ్యులకు గురువారం రూ.50,000 అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, పంటలు బాగా పండి మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లోక రవీందర్ రెడ్డి, కొమ్మ పోచాలు, సిరికొండ కొమురయ్య, బండి స్వామి, మెండే రాజయ్య, కామల్ల లచ్చయ్య, చీదురు శ్రీనివాస్, దారవేన పోషాలు, చింతమల్ల రాములు, నిట్టు బీరయ్య, చింతమల్ల రాజు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు

## - పోలీస్ కమీషనర్ హెచ్చరిక
## - ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 13,869 మందిపై కేసులు నమోదు
## - రూ.1,13,43,400/- జరిమానాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణ ప్రజలకు పోలీస్ కమీషనర్ ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన 769 సీసీటీవీ కెమెరాలు జూన్ 27, 2025 నుండి పూర్తిగా అందుబాటులోకి వచ్చాయని, ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షిస్తామని, తదనుగుణంగా చలాన్లు జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. చర్యల ప్రధాన లక్ష్యం పౌరుల భద్రతను పెంచడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించడం అని కమిషనర్ పేర్కొన్నారు.

**- సీసీటీవీ పర్యవేక్షణలో గుర్తించబడే ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు**

ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్: ట్రాఫిక్ సిగ్నల్ దాటి ముందుకు వెళ్లడం, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్: ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్: కారు నడుపుతున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించక పోవడం, రాంగ్-సైడ్ డ్రైవింగ్: వ్యతిరేక దిశలో డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం: వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ట్రిపుల్ రైడింగ్: ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం, అతివేగం/ర్యాష్ డ్రైవింగ్: చాలా వేగంగా లేదా ప్రమాదకరమైన వేగంతో వాహనాన్ని నడపడం. పైన పేర్కొన్న ట్రాఫిక్ నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించినందుకు



వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయబడతాయని కమిషనర్ హెచ్చరించారు. అందువల్ల, కరీంనగర్ నగర పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మరియు పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

**- ఉల్లంఘనల వివరాలు: జూన్ 27 నుండి నేటి వరకు**

మొత్తంగా జూన్ 27వ తేదీ నుండి ఈరోజు (జూలై 17, 2025) వరకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 13,869 మందిపై కేసులు నమోదు కాగా, ఈ కేసుల్లో రూ.1,13,43,400 (ఒక కోటి పదమూడు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల రూపాయలు) జరిమానాలు విధించబడ్డాయి.

**- వీటిలో ముఖ్యంగా**

ట్రిపుల్ రైడింగ్: 8,808 కేసులు నమోదు కాగా, రూ.1,05,69,600 (కోటి ఐదు లక్షల అరవై తొమ్మిది వేల ఆరు వందల రూపాయలు) జరిమానా విధించబడింది. సీట్ బెల్ట్ ధరించకుండా డ్రైవింగ్: సీసీ కెమెరాల్లో పట్టుబడిన 3,437 మందిపై రూ. 3,43,700 (మూడు లక్షల నలభై మూడు వేల ఏడు వందల రూపాయలు) జరిమానా విధించబడింది. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్: సీసీ కెమెరాల్లో పట్టుబడిన 251 మందిపై రూ. 2,51,000 (రెండు లక్షల యాభై ఒక్క వేల రూపాయలు) జరిమానా విధించబడింది. రాంగ్ రూట్ డ్రైవింగ్: సీసీ కెమెరాల్లో పట్టుబడిన 418 మందిపై రూ. 83,600(ఎనభై మూడు వేల ఆరు వందల రూపాయలు) జరిమానా విధించబడింది. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ (మొదటి రోజు): జరిమానాలు విధించిన మొదటి రోజు 955 మంది పట్టుబడగా రూ. 95,500 (తొంభై ఐదు వేల ఐదు వందల రూపాయలు) జరిమానా విధించినట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.ప్రస్తుతానికి హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్‌పై జరిమానాలు విధించట్లేదని, ఇతర శాఖల సమన్వయంతో త్వరలో అవి కూడా అమలు చేస్తామని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు ఖరీముల్లా ఖాన్, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పచ్చునూరు గ్రామంలో పొలం బాట కార్యక్రమం

**సూర్య-మానకొండూర్**

మండలంలో లో వోల్టేజ్ సమస్యలు తగ్గించడానికి అదనంగా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.గురువారం మండలంలోని పచ్చునూరు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొలంబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వోల్టేజ్ సమస్యలు తగ్గించడానికి 25 కే.వి 4 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయగా వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పొలం బాట అనేది విద్యుత్ శాఖ వారు



రైతుల పొలాలకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకోవడానికి, విద్యుత్ వినియోగంలో మెరుగైన పద్ధతులను వివరించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది రైతుల పొలాలకు వెళ్లి, విద్యుత్ సంబంధిత సమస్యలను తెలుసుకున్నారు. అలాగే, కెపాసిటర్ల వాడకం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, విద్యుత్ పొదుపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎస్.ఈ రమేష్ బాబు పచ్చునూరు గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించడంతో ఎమ్మెల్యే సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో విద్యుత్ శాఖ డి.ఈ రూరల్ తిరుపతి, టెక్నికల్ డి.ఈ ఉపేందర్, ఏ.డి.ఈ శ్రీనివాస్, మానకొండూరు ఏ.ఈ సత్యనారాయణ, అలు గునూర్ ఏఈ.వి వీరా చారి, విద్యుత్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాలు అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన కాశిగంటి పద్మ అనే మహిళ ప్రమాదవశాత్తు కుడి కాలు కోల్పోయి ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించారు. ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆమెకు భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో గురువారం



కృత్రిమ కాలును అందజేశారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో గత పది సంవత్సరాలుగా విద్యా, వైద్యం, ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని, ఇవేకాక కంటి చూపు లేని వారికి ఉచితంగా సర్జరీలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, గంగారం మాజీ సర్పంచ్ కూరపాటి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎలగందుల ఖిల్లా పైకి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**- బిజెపి నాయకులు బైరెడ్డి వంశీ**

**సూర్య, కరీంనగర్**



ఎలగందులలో గల చారిత్రాత్మక కట్టడమైన ఎలగందుల ఖిల్లాకు దశాబ్దాల నుండి ఒక సాంప్రదాయం ఉంది ప్రతి సంవత్సరం శ్రావణమాసం మొదలైనప్పటి నుండి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శ్రావణమాసం ముగిసే వరకు ఖిల్లాపై గల శ్రీలక్ష్మీనరసింహ స్వామిని, ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు చాలామంది వస్తుంటారు అయితే దర్శించుకునేందుకు ఎలగందుల నుండే కాకుండా చుట్టు ప్రాంతాల్లో ఉన్న వివిధ గ్రామాల నుండి కూడా స్వామివారిని దర్శించుకోవడానికి రావడం జరుగుతుంది కావున అట్టి శ్రావణమాసంలో వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి అని బిజెపి నాయకులు బైరెడ్డి వంశీ ప్రభుత్వ అధికారులను కోరారు. అంతేకాకుండా సందర్శకులు వెళ్లే మెట్ల మార్గాన ఉన్న చెత్తను, గడ్డిని తొలగించి శానిటైజేషన్ చేసి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఆంతరాయాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలి అని కోరారు.

# చెల్పూర్ పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూరు పిహెచ్సిని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని వార్డులను సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది సక్రమంగా వస్తున్నారా లేదా తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ శుక్రవారం సభల కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సీజనల్ డిసీజెస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మధుకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది అక్రమ నిర్మాణాలు,రోడ్డు, పుట్ పాత్ ఆక్రమణలు తొలగించడం జరిగింది. నగరంలోని క్రిస్టియన్ కాలనీ లో గల ఓ అపార్ట్మెంట్ డెసిడెన్సీలో అక్రమంగా పార్కింగ్ స్థలంలో ప్లాట్ నిర్మాణం చేశారని గతంలో అపార్ట్మెంట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు, కోర్టు ఆర్డర్ మేరకు గురువారం రోజు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన కట్టడాన్ని టౌన్ ప్లానింగ్ విభాగం తొలగించి వేశారు. మరో వైపు నగరంలోని ఆరేపల్లి, సీతారాంపూర్ (డీమార్ట్) రోడ్డులో రోడ్డు, పుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న ఎంక్రోజ్ మెంట్లను తొలగించి వేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపిలు శ్రీధర్, వేణు, టిపిఎస్ రాజ్ కుమార్, టీపిబిఓ నవీన్, సాయి కిరణ్, ఖాధర్, నధియా, పోలీస్ సిబ్బంది, డిఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్

**సూర్య, తిమ్మాపూర్**

జడ్పిహెచ్ఎస్ ఎల్ఎండి కాలనీ తెలుగు మీడియం పాఠశాలలో గురువారం నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రణవ్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల విద్యార్థులకు రక్త పరీక్షలు, అనారోగ్య తెలుసుకొని విద్యార్థులకు మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది సూపర్వైజర్ వెంకటేశ్వరి, ఏఎన్ఎండి తిరుమల, కవిత, రజిత, ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా బోనాల జాతర

**సూర్య, కరీంనగర్**



భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో బోనాల జాతరను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకతనిచ్చే పండుగగా పేర్కొంటూ, ఇది మతసామరస్యానికి నిదర్శనమని, భవిష్యవాణి వంటి సంప్రదాయాలు భావోద్వేగాలను రెట్టింపు చేస్తాయని అన్నారు.పాఠశాల విద్యార్థులు బోనాల నేపథ్య నృత్యాలతో ఆకట్టుకోగా, భగత్ నగర్ చౌరస్తా నుండి పాఠశాల వరకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు.



# వర్గ పోరుతో బీజేపీలో పెరిగిన కాక

## - ఈటెల వర్గం దారి ఎటు...!?

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ నియోజకవర్గంలో ఇంతకాలం స్తబ్దుగా ఉన్న బిజెపిలో వర్గ పోరు కాక రేపి ది. పైకి నాయకులు ఎంత కాదన్నా... లేదన్నా... ఒక వర్గం నాయ కులు మరో వర్గం నాయకులపై ఆధిపత్యం చెలాయిస్తూనే ఉన్నారు. హుజురాబాద్ నియోజ కవర్గం లో కేంద్రమంత్రి బండి సంజ య్, హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ల అభిమానుల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి హుజురాబాద్ లో నెలకొని ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతు న్నారు. ఈటల వర్గం కు చెందిన నాయకులకు పార్టీ పదవుల్లో స్థానం దొరకకుండా బండి సంజయ్ వర్గం ప్రయత్నిం చిందని ఆరోపణలు ఉన్నాయి. గురువారం హుజురాబాద్ లో జరిగిన బండి సంజయ్ సమావేశంలో ప్లెక్సీ లలో ఈటల రాజేందర్ ఫోటోలు బండి సంజయ్ వర్గం వారు పెట్ట లేదు. దీంతో ఈటెల వర్గం నాయకులు ఆగ్ర హం వ్యక్తం చేసి తాము ప్రింట్ చేసిన ప్లెక్సీ లలో ఈటెల ఫోటోను పెట్టారు. ప్లెక్సీల గురించి రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది.



సైకిళ్ల పంపిణీ కార్యక్రమం అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ తమ పార్టీలో ఎలాంటి వర్గాలు ఉండవని అందరూ పార్టీ కోసం పనిచేయాలని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ వర్గ పోరు లేదని చెప్పిన కొన్ని గంటలలోగా ఈటల వర్గానికి చెందిన హుజూరాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి పార్టీకి పదవికి రాజీనామా చేశారు. ఇంతే కాకుండా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ వీణవంక జమ్మికుంట ఇల్లంత కుంట కమలాపూర్ మండలాల్లో ఈటల వర్గా నికి చెందిన నాయకులు రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తుంది. వీరంతా ఆ సమావేశాల్లో బిజెపి పార్టీలో తమ భవిష్యత్తు ఏమిటి..? పార్టీలో ఉండాలా ..? వద్దా...? అన్న చర్చ చేస్తున్నట్లు సమాచారం. సమావేశాల అనంతరం పలు వాహనాల్లో ఈటల వర్గం నాయకులంతా మల్కాజిగిరి కి వెళ్లి ఈటలతో సమావేశం అవుతారని అక్కడ తమ భవిష్యత్తు నిర్ణయించుకుంటారని తెలుస్తుంది. ఏది ఏమైనా వర్గ పోరు కమలంలో కాక రేపిందని చెప్ప వచ్చు. ఇది అధిష్టానం జోక్యంతో టీ కప్పులో తుఫానుల మారిపోతుందని పార్టీ అభిమానులు ఆశిస్తున్నారు. బిజెపిలో వ్యక్తులు ప్రధానం కాదని పార్టీ ముఖ్యమని వారు అంటున్నారు.

# గ్రూపులు కడితే..... టికెట్లు రావు

## - అందరి ఎజెండా పార్టీ అభివృద్ధి కావాలి

## - జల వివాదాలపై ఇరు రాష్ట్రాల సిఎంల సమావేశంతో కేంద్రం తొలి విజయం

## - కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య, హుజురాబాద్**

బిజెపిలో ఉన్న ప్రతి కార్యకర్త వ్యక్తుల కోసం కాకుండా పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని, పార్టీలో గ్రూపులు కడితే టికెట్లు రావని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపిలో గ్రూపుల్లేవని, ఉన్నదల్లా మోదీ గ్రూపేనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారందరికి నిధులిస్తున్నానని, గ్రూపుల పేరుతో రాజకీయాలు చేస్తే టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయకుండా నేను బండి సంజయ్ వర్గమని ఎవరు మాట్లాడినా టిక్కెట్లు రావని, అందరం కలిసి జెండా కోసం, పార్టీ కోసం పని చేయాలని, బిజెపిలో వర్గాలు ఉండవని, వ్యక్తి కోసం పనిచేయరని, పార్టీ కోసమే పని చేస్తారని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి సైతం తనకు వ్యతిరేకంగా పనిచేశాడని, కానీ గతంలో ఆయన పనితీరు, పార్టీకి కట్టుబడిన తీరును బట్టి జిల్లా అధ్యక్షునిగా నియమించాలని అన్నారు.



**- సిఎంల సమావేశం కేంద్రం తొలి విజయం....**

గోదావరి, కృష్ణ నదుల అనుసంధానం, బనకచర్ల ప్రాజెక్టు మొదలైన వివాదాస్పద విషయాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరపడమే కేంద్ర ప్రభుత్వ తొలి విజయం అని ఆయన అన్నారు. బనకచర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఉందని, ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు కేంద్ర ప్రభుత్వానికి అవసరమని, అందుకే ఒక కమిటి వేసిందని, ఆ కమిటిలో నిపుణులు తేల్చిన విషయాలపై రాష్ట్రాలతో చర్చించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎవరికి తొత్తుగా ఉండదని, ఎవరితో కుమ్ముక్కు కాదని, దీనిపై కాంగ్రెస్, బిఆర్ఎస్ చేస్తున్న వాదనలో నిజం లేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణకు ఏమి జరగలేదని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కూడా ప్రజలకు వీసమెత్తు కూడా ప్రయోజనం కలగలేదని అన్నారు. ప్రజలు, పార్టీలు, రాజకీయ నాయకులు చేస్తున్న మాటలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడే బిజెపిని బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సెంటిమెంటును రగిలించాలని చూస్తే ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, కేవలం మాటలు, ప్రకటనలు తప్ప ఏమి జరగదని అన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని నువ్వు కొట్టినట్టు చెయ్....నేను ఏడ్చినట్టు చేస్తా అన్న చందంగా వారి మధ్య సంబంధం ఉందని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో 24న సిట్ ముందు విచారణకు హాజరవుతున్నానని, కాళేశ్వరంలో ఏ స్థాయిలో అవినీతి జరిగిందో అధికారుల అక్రమాస్తులే నిదర్శనం అని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ కుటుంబం భారీ ఎత్తున దోచుకుందునడానికి అధికారుల ఆస్తులే నిదర్శనం అని అన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ప్రజలను మోసం చేసే వారికి గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పుప్పాల రఘు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విపత్తును ఎదుర్కోవడంలో "ఆపద మిత్ర" వాలంటీర్లు ముందుండాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవెన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో 142 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్సిసి వాలంటీర్లకు బీసీ స్టడీ సర్కిల్లో 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగు తున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కునేందుకు గ్రామాల్లో, పట్టణ ాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు మొదటి విడతలో ఆపద మిత్ర శిక్షణ ఇచ్చామని తెలిపారు. రెండో విడతలో డిగ్రీ విద్యార్థులు, ఎన్సీసీ వాలంటీర్లు విజయ వంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని అన్నారు. శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి విపత్తునూ ఎదుర్కొనే విధంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండి ప్రజల ప్రాణాలను రక్షించాలని అన్నారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించు కోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంలోనూ ఆపద మిత్రులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

## - అర్హులైన వారందరికీ ఇల్లిస్తాం

## - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**



గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధి,మౌలిక వసతుల కల్ప నపై ప్రత్యేక దృష్టి సారిం చిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో అంగన్ వాడీ భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు, రెండు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. స్థలాల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 1148 అంగన్వాడీ భవనాలు, 1144 గ్రామ పంచాయతీ భవ నాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుం దని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన పరి పాలన, మౌలిక వసతులు కల్పించాలనే బలమైన సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగు తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి మండలానికి రెండు గ్రామ పంచాయతీ భవనాలు మరో రెండు అంగన్వాడీ కేంద్రాలు నిర్మిం చాలనే ఆశయంతో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ పనులను వేగవంతం చేసింద న్నారు. పల్లె ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇంటి జాగా లేని వారి కూడా నివేశన స్థలాలిచ్చి ఇళ్లు మంజూరు చేస్తామని, జిల్లా కలెక్టర్ నుంచి అనుమతి రాగానే ఈ ప్రక్రియను వేగ వంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీ నారాయణ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, మహ్మద్ అబ్దుల్ సమద్, రాచపల్లి సరిత-ప్రసాద్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, చంద్రమౌళి, అశోక్, గూడ స్వామి, అల్లాడి రఘు, అయితం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, ఇందులో భాగంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ పట్టణంలో గల మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు తో పాటు గత ఉమ్మడి రాష్ట్రంలో 2 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు అప్పటి ప్రభుత్వం అందించిందని, ప్రస్తుతం మన ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు. పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడితే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ క్రింద చికిత్స పొందే అవకాశం లభించిందని అన్నారు. నేడు వేల సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయడంలో కృషి చేసిన అధికారులకు ప్రభుత్వ విప్ అభినందనలు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల్లో భవిష్యత్తులో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలలోని మహిళలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా, 2 లక్షల రూపాయల లోన్ బీమా కల్పించామని అన్నారు. పెట్రోల్ బంక్, ఆర్టిసి కు అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అనేక రంగాలలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, ఆదానీ , అంబానీ లకు పోటీగా మన మహిళలు వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా 14 వేల లబ్ధిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు అదనంగా 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కమిటీ మార్కెట్ చైర్మన్ రాము, డిఎం సివిల్ సప్లై రజిత తాసిల్దార్లు , లబ్ధిదారులు, సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో కలెక్టర్ విస్తృత పర్యటన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్ ఎల్ గార్డెన్ వెనకాల 27వ వార్డు నాలా సమస్యలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ గురువారం పరిశీలించారు. వాటర్ సరిగా వెళ్తుందా లేదా ఇల్లీగల్ అక్రమ కట్టడాలు ఉన్నట్లయితే కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయాలి అని నీటిపారుదల శాఖకు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు.ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర మేజర్ జంక్షన్ నాల లు ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలి సూచించారు. ధరూర్ కెనాల్ దగ్గర రోడ్ ప్రమోషన్ అయిన దానిని పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. చింతకుంట చెరువు వాటర్ బయటకు వెళ్ళుట కొరకు నాలా లు రాజీవ్ చౌరస్తా కూడలిలో పరిశీలించారు డ్రైనేజీ లలో చెట్లు ముళ్ళ పొదలు.వేస్టేజ్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ గా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు.జగిత్యాల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ, డ్రెయిన్లు, వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.రామాలయం పక్కన ఉన్న ప్రభుత్వ భూములు 18వ వార్డు పెద్ద నాలా, కాలువ వద్ద1వ వార్డు, శంకులపల్లి 14వ వార్డు సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్లు, వాగులు, కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లాకలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడ్లో తీసుకోవాలని, మునిసిపల్, నీటిపారుదల, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల్ రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాలమున్సిపల్ కమిషనర్ స్పందన, నీటిపారుదల శాఖ ఖాన్ జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మిడ్ మానేరును ముట్టడిస్తాం

## - రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధంవేణు

**సూర్య, ఇల్లంతకుంట.**



వరి నార్లు, పంట పోలాలు ఎండిపోతున్న,వెంటనే నీళ్లు విడుదల చేయకపోతే రైతులతో కలిసి మిడ్ మానేరు ముట్ట డిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు హెచ్చరిక చేశారు. గురువారం మండలంలోని పొత్తూరు బ్రిడ్జిపై రైతులు నిర్వహించిన ధర్నా -రాస్తారోకో కి మద్దతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు సాగు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని,దుక్కి దున్ని పొలాలు సిద్ధం చేసి పెట్టారని, కానీ వర్షాలు లేక కాలువల ద్వారా నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని, మధ్యమనేరు కుడి కాలువ,వాగు ద్వారా నీటిని విడుదల చేసి సుమారుగా 15000 ఎకరాలకు తక్షణమే అందజేయాలని కోరారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు నీళ్ల కోసం ఆలోచన చేసిన వెంటనే వాళ్ళు కోరిన విధంగా నీటిని విడుదల చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం కాళేశ్వరం నీటిని అందజేసే అవకాశం ఉన్న కుట్రపూరితంగా వ్యవహ రిస్తుందన్నారు. ఈ విషయంపై మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు రెండు రోజులలోగా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పొత్తూరు, కట్కూర్, వల్లంపట్ల, ఓగులాపూర్, నర్సక్కపేట, రంగంపేట, వంతడుపుల, గాలిపల్లి, జవారిపేట, తాళ్లపల్లి గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**

2025 సంవత్సరానికి గాను పిఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం సభ్యత్వం నమోదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యాలా అమర్నాథ్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదులో రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా బాధ్యులు ఈగ శ్రీధర్ కుమార్, రాజేష్ మండల అధ్యక్షులు జి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్,రాజ్ కుమార్, విశాల్ పాల్గొనడం జరిగింది.

# వీర్నపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో చెలిమి కార్యక్రమం

**సూర్య వీర్నపల్లి**





వీర్నపల్లి మండలంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో చెలిమి సామాజిక, భావోద్వేగ మరియు మానసిక సంక్షేమం" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎస్. బాలకృష్ణ హాజరు య్యారు. ఆయన విద్యార్థులతో స్వీయ అవగాహన, భావోద్వేగాల నిర్వహణ, సామాజిక అవగాహన, బాధ్యతాయుతమైన నిర్ణయాలు, సంబంధ పరిరక్షణ నైపుణ్యాలు వంటి అంశాలపై చర్చిం చారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ మాట్లా డుతూ.. "పిల్లల మనోస్థితి ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇటువంటి కార్యక్రమాలు వారికి స్వీయనైపుణ్యాలను అభివృద్ధి చేసే దిశగా తోడ్పడతాయి అని పేర్కొ న్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ లక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థుల అంతర్ముఖ అభివృద్ధికి చెలిమి లాంటి కార్యక్రమాలు అవసరం. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరగడానికి ఇది మేలుచేసే మార్గం అని తెలి పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య,రజిత, ప్రవీణ, మౌనిక, మనోజ్, గంగశ్రీ , విద్యార్థులు పాల్గొన్నారు.



# వరి నార్లు ఎండిపోతున్నాయి

## - మధ్య మానేరు జలాశయం నుండి విడుదల చేయాలి

## - పొత్తూరు బ్రిడ్జిపై రైతుల రాస్తారోకో

**సూర్య, ఇల్లంతకుంట**

వరి నార్లు ముదురి ఎండిపోతున్నాయని రైతులు ఆగ్రహంతో మండలం లో ని పొత్తూరు బ్రిడ్జిపై కి చేరుకొని గురువారం రాస్తారోకో చేశారు.ఈ సంద ర్భంగా రైతులు మాట్లాడుతూ వరి నార్లు పోసి నెల రోజులు అవుతు న్నా యని, పోలాలు దున్నేందుకు బావుల్లో భూ గర్భ జలాలు అడగంటి పోయా యని,గత 2 వారాల క్రితం అధికార యంత్రాంగం దృష్టికి రైతులు వినతి పత్రం అందజేసిన కూడా పట్టించుకోలేదన్నారు.మధ్య మానేరు జలాశ యం నుండి కుడి కాలువ కుడి కాలువ ద్వారా పంట పోలాలకు నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సంఘీభావంగా రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు బైఠాయించారు.విషయం తెలుసుకున్న ఎస్సై సిరిసిల్ల అశోక్, పోలీసులు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి ప్రభుత్వ దృష్టికి తీసుకెళతామని చెప్పడం తో రాస్తారోకో ను విరామింపజేశారు. గాలిపల్లి, తాళ్లపల్లి, వంత డుపుల,రంగపేట, వల్లంపట్ల తదితర గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కతో సుల్తాన్ పూర్ మహిళలు.

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన స్వశక్తి గ్రూపు మహిళలు రాష్ట్రమంత్రి సీతను కలిసి తాము చేపట్టిన పనులను వివరిం చినట్లు గురువారం మహిళలు తెలిపారు. పెద్దపల్లిలో జరిగినమహిళా శక్తి సంబరాలకు వచ్చిన గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు చీరతోపాటు తాము ఉపాధిగా ఎంచుకొని తయారు చేస్తున్న సకినాలను ఇతర తినుబండారాలను అందజేయగా ఆనందంగా స్వీకరించి అభినందించారని పేర్కొన్నారు.



# రక్త దానం చేసిన అడ్వకేట్ నిసాని రామ చంద్రం

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మెడ్ కవర్ ప్రైవేటు వైద్యశాలలో గొల్లపల్లి మండలం చిల్వకోడూరు కి చెందిన రాజవ్వ గుండె వ్యాధితో బాధపడుతువారికి కావలసిన బి పాజిటివ్ రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారికి కావలసిన రక్తాన్ని అడ్వకేట్ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం గారు మానవత దృక్పతంతో వెంటనే స్పందించి ఆయుష్ రక్తనిధి కేంద్రంలో 26 వ సారి రక్తదానం చేయడం జరిగింది.రక్తదాతకు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెగా ఫాన్స్ జిల్లా ఇంచార్జ్ గాలిపెల్లి కుమార్ పాల్గొనడం జరిగింది.

# 42 శాతం బిసి రిజర్వేషన్ల అమల్లో ఆది శ్రీనివాస పాత్ర కీలకం

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు**

**సూర్య, వేములవాడ**



బీసీలకు స్థానిక సంస్థలు ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల అమలులో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాత్ర కీలకమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు. వేములవాడలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను గురువారం రోజున బీసీ సంక్షేమ సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ బీసీ కుల గణనకు సంబంధించి తీర్మానాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో ప్రవేశపెడితే దానిపై చర్చించి, అసెంబ్లీలో బలపరిచే అవకాశం ఆది శ్రీనివాసు కు దక్కడం గొప్ప విషయం అని పర్ష హన్మాండ్లు అన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా వారికి అండగా ఉండేందుకు బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు వారికి తీసుకువచ్చిన ఐదు లక్షల పథకం ప్రవేశపెట్టి అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించడంలో ఆది శ్రీనివాస్ పాత్ర మరువలేనిధన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ప్రతిపక్షపాలు ఎన్ని కుట్రలు చేసినా మొండి పట్టుదలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థ ఎన్నికలలో ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి క్యాబినెట్ ఆమోదించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కీలకపాత్ర వహిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు కు బీసీ సంక్షేమ సంఘం పక్షాన పర్ష హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు అమలుకు చేస్తున్న కృషికి గాను గురువారం రోజున వేములవాడలో ఆది శ్రీనివాసును బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. స్వీట్లు పంపిణీ చేశారు. గతంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదు, గతంలో సీఎం కేసీఆర్ ఉన్నప్పుడు సంవత్సరానికి 100 కోట్లు కేటాయిస్తానని మాట ఇచ్చి మోఖం చాటేసారన్నారు. కానీ వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ ఎన్నికైన అనంతరం దక్షిణ కాశీగా పేరు ఉన్న రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రోడ్ల విస్తరణ గాని భక్తుల సదుపాయాలు కూడా గాని ఆలయ విస్తరణ గాని దాదాపు 100 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన చరిత్ర ఆది శ్రీనివాస్ కే తక్కుతున్నదని పర్ష హన్మాండ్లు కొనియాడారు. వేములవాడ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఆది శ్రీనివాస్ ఎంతో కృషి చేస్తున్నారని, ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఆది శ్రీనివాస కు నీరాజ నాలు పలుకుతున్నారని పర్ష హన్మాండ్లు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఆది శ్రీనివాసును ఎమ్మెల్యే గా గెలిపించుకోక తప్పు చేసుకున్నామని ఇక్కడి ప్రజలు పాశ్చాతాపడుతున్నారని, బీసీ బిడ్డగా వేములవాడ ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్ గా రాణిస్తున్న ఆది శీనన్నను చూసి బీసీలుగా గర్వపడుతున్నామని, ఆది శ్రీనివాస్ కు దక్కుతున్న గౌరవం యావత్ బీసీల అందరికీ దక్కుతున్న గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరగడం రాహుల్ గాంధీ ఆలోచనని ఎవరికి ఎంత వాటా అనేది జనాభా ప్రాతిప్రాధికన జరగాలంటే కులగణన ఏకైక మార్గమనీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భావించారని అన్నారు. గతంలో కుల గణన కు వ్యతిరేకంగా కేంద్రము సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించిన చరిత్ర బిజెపి పార్టీది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కులగనన చేసి లెక్కలు తీస్తే బీసీల జనాభా 56.36 శాతంగా బీసీల జనాభా తేలిందని, సీఎం రేవంత్ రెడ్డి, పిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ బీసీలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్లు చట్టం రూపొందిస్తున్న క్రమంలో అసెంబ్లీలో బీసీ బిల్లును బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడితే అట్టి బీసీ బిల్లును బలపరిచే అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నదని అందుకే ఎన్ని ఆటంకాలు వచ్చినా 42 శాతం రిజర్వేషన్ల బీసీల అంశాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్స్ సంబంధించి అసెంబ్లీలో టిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు మద్దతు ఇచ్చా రని, కానీ బయట మాత్రం వేరే ప్రచా రం చేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించి రాజ్యాంగ సవరణ చేసి చట్టం చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవలసిన సమయం ప్రతిపక్ష పార్టీలకు ఆసన్నమైనదని, బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్న దాంట్లో ముస్లింల అంశాన్ని బిజెపి పార్టీ చేర్చి రాద్ధాంతం చేస్తున్నదని, గుజరాత్ లో బీసీలతో పాటు ముస్లింలకు రిజర్వేషన్లు ఆనాడు మోడీ ముఖ్యమంత్రి ఉన్నప్పుడే రిజర్వేషన్లు అమలు చేసిన విషయాన్ని ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. దానికి ఏమి సమాధానం చెప్తారనీ బిజెపి నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్ల అమలులో తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం పక్షాన కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వా నికి అండగా ఉంటున్న బీసీ సంక్షేమ సంఘం కు ఆది శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ మూడు దశాబ్దాలుగా బీసీల హక్కుల కొరకు సమస్యల కొరకు పోరాడుతున్న పర్ష హన్మాండ్లును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేష్ యాదవ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ కమలాకర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు చిలుక రమేష్, వేములవాడ పట్టణ అధ్యక్షుడు సాయికుమార్ ,వేములవాడ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు నంద్యాడాపు శ్రీనివాస్, నాయకులు కంచర్ల రాజు, తోట్ల రాములు యాదవ్ ,బోయిన శ్రీనివాస్, ఇల్లంతకుంట తిరుపతి, కుసుమ ప్రభాకర్, రాజు, బూర ఆంజనేయులు, దేవనపల్లి శ్రీకాంత్, చిందం శ్రీధర్ తదితరు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షునికి రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకుల సన్మానం


**సూర్య జగిత్యాల ప్రతినిధి**



టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా భారీ మెజారిటీతో రెండవ సారి గెలుపొందిన చీటి శ్రీనివాసరావును తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ భాద్యులు గండ్ర రాజేందర్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా శాలువా కప్పి తమ యూనియన్ డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్య క్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, ఉపాధ్యక్షురాలు అర్చన కుమారి, అసోసియేట్-1 అధ్యక్షులు కట్ట విష్ణు, అసోసియేట్ -2 అధ్యక్షులు ధూస రాజశేఖర్, అరనైజింగ్ కార్యదర్శి రాజేం దరావు, క్యాషియర్ నరేందర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, నాయబ్ తహసీల్దార్, తిరుపతి నాయక్, గిర్ధవార్ వినయ్ సీనియర్ సహాయకులు భాస్కర్ తదితరులు ఫాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ప్యాక్స్ ఎఫ్ పి ఓ గా గుర్తింపుకు కృషి సిబ్బంది కి సన్మానం

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట ప్యాక్స్ ను ఎఫ్ పి ఓ రైతు ఉత్పత్తి సంస్థగా గుర్తింపు కు కృషి చేసిన సిఇఓ చిట్టీ రవీందర్ రెడ్డి, సిబ్బందిని ప్యాక్స్ ఇంచార్జి చైర్మన్ గౌడుగు తిరుపతి అభినందించి,శాలువా లు కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ పి ఓ ద్వారా రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రైస్ మిల్లులు, శీతల గిడ్డంగులు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడాని రైతు ఆర్థికంగా ఎదగడానికిఎఫ్ పి ఓ దోహదపడుతుందని తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సిఇఓ చిట్టీ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు గజ్జెల సత్తయ్య, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్ లో.. ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్

**- విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన**

**సూర్య గంభీరావుపేట**



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈవై స్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్ లో భాగంగా ఒక రోజు ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు బ్యాంకింగ్ వ్యవస్థ , వ్యాపార రంగం, ఆర్థిక లావాదేవీలు, ఇన్సూరెన్స్, ఎటిఎం సర్వీసుల సేవలు, నగదు రహిత లావాదేవీలు తదితర అంశాలపైనా స్టాల్స్ ఏర్పాటు చేసి సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాపులో విద్యార్థులు స్వయంగ పాల్గొని వివిధ రకాల వ్యాపార లావాదేవీలను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ స్టాల్స్ ని ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, ప్రదానోపాధ్యాయురాలు కే. పద్మాదేవి ఉపాధ్యాయులు అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు సందర్శించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజుగురు హిరేమత్, దూరంగ్ బోసు మల్లిక్, మహేందర్ లంక, క్లస్టర్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**



అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ హాల్ లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కోర్ట్ హాల్ లో న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి/జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ నారం తో కేక్ కట్ చేయించి,న్యాయ రంగంలోని వారి సేవలను గుర్తిస్తూ న్యాయమూర్తినీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్(PP)ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి,కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి,కోశాధికారి నల్ల గంగాధర్, గుంటుక సురేష్ బాబు,పోతని ప్రవీణ్, మంచాల జగన్,గుంటుక మహేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్,కార్యదర్శి కొంపెల్లి సురేష్ ,న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.న్యాయవ్యవస్థ సమాజానికి అండగా నిలుస్తున్న నేపథ్యంలో,న్యాయమూర్తులు, న్యాయవాదుల సేవలను స్మరించుకుంటూ ఈ దినోత్స వాన్ని నిర్వహించడం ఎంతో ప్రాముఖ్యత గల విషయం అని నిర్వాహకులు పేర్కొన్నారు.అంతర్జాతీయంగా న్యాయ పరిరక్షణకు దోహదపడే వ్యక్తులను గౌరవించడం,న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని క్లబ్ అధ్యక్షులు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా లయన్ సభ్యులు కోర్ట్ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణం లోని గుడేటి కాపు సంఘ భవనంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొరవ తో మంజూరైన 144 ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్‌లో భారీ వర్షం

**- నేలకొరిగిన చెట్లు - రాకపోకలకు అంతరాయం**





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం లో గురువారం భారీ వర్షం కురిసింది.ఆకాశానికి చిల్లులు పడినట్లుగా కురుస్తూ భారీగా వీచిన గాలులకు రహదారుల వెంట చెట్లు నేలకొరకడంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.గత కొన్ని రోజులుగా వరుణుడి కరుణ కోసం ఎదురు చూస్తున్న అన్నదాతల్లో ఆనందం వెల్లివిరిసింది. లోతట్టు ప్రాంతాల్లో పంట పొలాలు నీటమునిగాయి.పలు గ్రామాలలో పై భాగాన నుండి భారీగా వరద నీరు చెరువుల్లో కి విపరీతమైన నీరు చేరుతుంది. రైతులు ప్రజలు రాకపోకలకు వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. భారీగా కురిసిన వర్షానికి రైతులు హర్షం వ్యక్తం చేశారు. భూగర్భంలో నీటి శాతం పెరుగుతుందని సమృద్ధిగా పూర్తిస్థాయిలో పంటలు పండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీభత్సమైన గాలి వానకు నేలకొరిగిన చెట్లను కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ జెసిబి సహాయంతో తొలగించడంతో ప్రయాణికుల రాకపోకలకు సుగమమైంది.

## సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

**- ముచ్చర్ల లో ప్రజలకు అవగాహనా కల్పించిన ఎస్సై రమాకాంత్**

**సూర్య గంభీరావుపేట**



సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ. రమాకాంత్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో గురువారం రాత్రి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ. రమాకాంత్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు విధిగా పాటించాలన్నారు. సోషల్ మీడియాపై పోలీసు నిఘా ఉంటుందని జాగ్రత్త వహించాలని,సీసీ కెమెరాల అవశ్యకతను వివరించి ప్రజలను అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పర్శరాములు, బాలశ్రీనివాస్, సాయిరాం కృష్ణ, మల్లేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని హెచ్ఎంఎస్ యూనియన్ జనరల్ సెక్రటరీ,వేజ్ బోర్డు మెంబర్ రియాజ్ అహ్మద్ అన్నారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ, వేజ్ బోర్డు మెంబర్ రియాజ్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన బ్రాంచ్ కమిటీ జీఎం కి పరిచయం చేయడం జరిగింది. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు నూతనంగా ఎన్నుకోబడిన బ్రాంచ్ కమిటీ జీఎం దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారం చేయాలని వారు సూచించారు. అడ్రియాల గనిలో అనేక కష్టాలు పడుతూ డ్యూటీలు చేస్తున్న ప్రతి ఒక్క కార్మికునికి ఇన్సెంటివ్ ఇవ్వాలని ప్రతిపాదించారు. అందుకు జీఎం కొలిపాక నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. అనంతరం జీఎం కొలిపాక నాగేశ్వరరావు ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు గోశిక అశోక్, బ్రాంచ్ సెక్రటరీ మహేష్, ఫిట్ సెక్రటరీ రాజశేఖర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు అజయ్, శ్రీకాంత్, చరణ్, హుస్సేన్, సోషల్ మీడియా సెక్రటరీ రవి పాల్గొన్నారు.



## కలిగోట లో ఘనంగా తీజ్ పండగ

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలోని కలిగోట తాండలో గురువారం తీజ్ పండగను ఘనంగా నిర్వహిం చారు. మహిళలు ఉపవాసంతో భక్తితో వారి పూర్వపు ఆచారాల ప్రకారం పార్వతి పరమేశ్వరులను పూజిస్తూ పలు రకాల పేర్లతో పిలవబడే తీజ్ పండుగను పిల్లా పాపలతో నృత్యాలు చేస్తూ జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల గిరిజన సంఘం అధ్యక్షులు ధరవాత్ ప్రకాష్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ, తండా నాయ కులు మంగ్య నాయక్ ,దర్శింగ్ నాయక్ , తిరుపతి నాయక్ తదితరు లున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**సూర్య, వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామానికి చెందిన నాగుల వేణు ఇటీవల మృతిచెందగా, అలాగే రుద్రవరం గ్రామానికి మాజీ ఎంపిటిసి అల్వాల పరుశరాములు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, లక్ష్మణ్, బుర్ర రాజశేఖర్, సాయి, నడిగొట్ల హరికృష్ణ, మెడికల్ రాజిరెడ్డి, కట్ట తిరుపతి, కట్ట ఎల్లయ్య, గుండెల్లి శ్రీనివాస్, తునికి నరేష్ , పచిమట్ల శ్రీనివాస్, తునికి శ్రీకాంత్, పార్వతి అంజి, కుశ మల్లయ్య, ఎరుకల కిషన్, పార్వతి అంజయ్య, కూతురు బక్కాయ్యా , ఎల్లా రాంరెడ్డి , చిట్యాని అశోక్, మునుకుట్ల సునీల్, అనుముల భరత్, ఎరుకల లచిరెడ్డి ఎరుకల రాజిరెడ్డి,అభిమన్యు, మెరుగు శ్రీనివాస్, సందీప్ రెడ్డి, ఎర్రం రవి తదితరులు ఉన్నారు.



## పాఠశాలలకు విత్తనాల పంపిణీ

**సూర్య - కథలాపూర్**



మండల కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలకు విద్యాధికారి లోకిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురు వారం మండల జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారంపల్లి అర్జున్ పంపిణీ చేశారు.ఈ ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఉండలనడంతో అంకాపూర్ విత్తనాలు,మొక్కలను అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్ల రాజయ్య,రవి, మామిడి పెల్లి శ్రీనివాస్ రెడ్డి,అల్లే పరమేశ్వర్,రాజేందర్, సతీష్, బాలకిషన్, జగన్, వెంకటేశ్వర బాబు, నజీర్,కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.




## ఫోటోగ్రాఫర్ల సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలి

**- సంఘాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు**

**- తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్**

**సూర్య కరీంనగర్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పట్టణ, మండల అసోసియేషన్లు ఐక్యంగా ముందుకు సాగాలని, సంఘాల బలోపేతానికి రాష్ట్ర అసోసియేషన్ పక్షాన ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక టీవీ గార్డెన్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా(కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల,సిరిసిల్ల) జిల్లాల పట్టణ,మండల అసోసియేషన్ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరూ తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర అసోసియేషన్‌కు అనుబంధంగా ఉన్న ఫోటోగ్రాఫర్ యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఫోటోగ్రాఫర్ కి కుటుంబ భరోసా వర్తిస్తుందని, ఇట్టి పథకం ద్వారా ఇప్పటివరకు 140 కుటుంబాలకు సుమారు 30లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అనేక కార్యక్ర మాలను ప్రారంభిస్తామని అన్నారు. రాష్ట్ర సంఘం ద్వారా ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,రాష్ట్ర కోశాధికారి భీమడి మాధవ రెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి, సౌత్ ఇండియా ప్రతినిధి పూజ రాజేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాకేష్, ఉదయ్, శ్రీనివాస్,ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కస్తూరి శ్యాంసుందర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ పట్టణ, మండలాల అసోసియేషన్ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## స్వచ్ఛ సర్వేక్షణ్ లో రామగుండం నగరానికి ఉత్తమ ర్యాంక్

**సూర్య-గోదావరిఖని:**

కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ర్యాంకుల్లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించి%శీ%ది. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న 4589 పట్టణాలతో పోటీ పడి 216 వ ర్యాంకు ను రామగుండం పురపాలక సంఘం సొంతం చేసుకుంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని 143 మున్సిపాలిటీలలో 28 వ స్థానంలో నిలిచి%శీ%ది. ఈ ఏడాది మల్కాపూర్ వద్ద నిర్మించిన ఎఫ్.సి.టి.పి ఉపయోగంలోకి తీసుకురావడంతో రామగుండం నగరం కు ఓడిఎఫ్ ప్లస్ హోదా దక్కింది. రామగుండం నగరం మెరుగైన ర్యాంకు సాధించడానికి ఈ హోదా తోడ్పడింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదలకు జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. కాగా రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించడానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి దరఖాస్తు

**సూర్య కరీంనగర్**



దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో విరాళం సేవలందిస్తున్న జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అర్హత కల్గిన నాయకుడిగా తన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పునర్నిర్మాణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఇన్‌చార్జ్ అద్దంకి దయాకర్‌కి దరఖాస్తు ఫారం అందజేశారు. ఎన్ఎస్‌యుఐ నుంచి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షునిగా పాటు, రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషిచేస్తున్నానని, తమ సేవలకు గుర్తింపు ఇవ్వాలంటూ ఆయన వినతిపత్రం ద్వారా కోరారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ సెంట్రల్ టీం పర్యటన.

**సూర్య ఓదెల**

మండలములోని శానగొండ గ్రామ%శీ% లో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సెంట్రల్ టీం పర్యటించారు. శాన గొండ గ్రామమునకు వచ్చిన సెంట్రల్ టీమ్ సభ్యులు యం. పి. డి. ఓ తో కలిసి గ్రామములో పర్యటన చేసి సిగ్రీ గెషన్ షెడ్డు, గ్రామ పంచాయతీ భవనం, స్కూల్, అంగన్ వాడి కేంద్రములు, పల్లె దావఖానా, సోక్ పిట్, మ్యాజిక్ సోక్ పిట్, ప్రతి ఇంటిలో మరుగుదొడ్లు వాడకము లో ఉన్నదా లేదా గ్రామములో సానిటేషన్ సక్రమముగా నిర్వహిస్తున్నది లేనిది తెలుసుకున్నారు. కార్యక్రమములో శ్రీ ఎంపీడీవో జి తిరుపతి ఎం పి ఓ , యం.డి షబ్బీర్ పాష, సెంట్రల్ టీమ్ సభ్యులు శ్రీ కె జయంత్ , శ్రీ రాఘవులు, రేణుక, రాంచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు జీవన జ్యోతులు కావాలి

## - కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**

మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో ఆర్థిక స్వావలంభన సాధించడమే కాకుండా జగతికి జీవన జ్యోతులు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు. గురువారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిర మహిళా శక్తి సంబురాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు తమ పిల్లలను తీర్చి దిద్దడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించడమే కాకుండా అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకుంటూ ఆర్థికంగా శక్తి వంతులు కావాలన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారులను చేసేందుకు కృషి చేయగా, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. అతివలు అంచలంచెలుగా ఎదుగేందుకు వీలుగా ప్రభుత్వం అనేక వినూత్న పథకాలు చేపట్టిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా ఓట్ల కోసం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఆయన చెప్పారు. అందులో భాగంనే వడ్డీ లేని రుణాలు ఇస్తుందని, అంతే కాకుండా ప్రభుత్వ పథకాల్లోనూ మహిళకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళా సంఘాలకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు అప్పగిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అభివృద్ధి అధికారి శ్రీధర్, ప్రాజెక్ట్ మేనేజర్లు సుధారాణి, తిరుపతి, వెంకట్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, మహ్మద్ అబ్దుల్ సమద్, రాచపల్లి సరిత-ప్రసాద్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, చంద్రమౌళి, అశోక్, గూడ స్వామి, అల్లాడి రఘు, అయితం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి

## - టీఎన్జీవో సంఘం నేతలు

**సూర్య కరీంనగర్**



టీఎన్జీవో సంఘ కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం స్థానిక టీఎన్జీవో భవనంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ సమన్వయకర్తగా జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన పీఆర్సీ అమలు ఆలస్యం, ఐదు డీఏల పెండింగ్, సీపీఎస్ రద్దుపై ప్రభుత్వం నిశ్చలత, రిటైర్డ్ ఉద్యోగుల లబ్ధుల ఆలస్యం, హెల్త్ స్కీమ్ విస్తరణపై సుదీర్ఘ చర్చ జరిగింది. సమస్యలను రాష్ట్ర కేంద్ర సంఘ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. అదే విధంగా, ప్రజలకు నాణ్యమైన సేవలందించడంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి సేవలను టీఎన్జీవో సంఘం నేతలు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకోవడం, ప్రజలతో మానవీయంగా మమేకం కావడం ఆమె సేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, సందీప్ రావు, జిల్లా సహాధ్యక్షులు రవీందర్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా చైర్మన్ ఇరుమల్ల శారదా, పట్టణ అధ్యక్షుడు రాజేష్, భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, తిమ్మాపూర్ కార్యదర్శి నాగరాజు, చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్, కార్యదర్శి గిరిధర్ రావు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్య క్షుడు తోట రామస్వామి, కార్యదర్శి శంకర్, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, సునీత, హరిప్రియ, సుస్మిత, శైలజ, సరిత, మహేష్, సందీప్, గోవింద, పతి శ్రీనివాస్, నగేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, అనిల్ కుమార్, లవ కుమార్, అజ్గారుద్దీన్, మల్క రాజేశ్వర రావు, అరసవేల్లి రాజేశ్వరరావు, బాలాజీ, సుమలత, బల్బీర్ సింగ్, కయ్యుం శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్ గ్లోబల్ పాటశాలలో విజయవంతంగా విద్యార్థి మోక్ ఎన్నికలు

**సూర్య కరీంనగర్**




నగరంలోని జాన్సన్ పాఠశాలలో విద్యార్థి మాక్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్నీ పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి,సింహాచలం హరికృష్ణ వంగల సంతోష్‌రెడ్డి ప్రారంబించారు. ముందుగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వంప్రసాద్,రాంరెడ్డి,సింహాచలం హరికృష్ణ,సంతోష్ రెడ్డి విద్యార్థి ఎన్నికలలో పాల్గొని వారి ఓటు హక్కుని వినియోగించుకున్నారు. తదుపరి వివిధ విభాగల్లో స్కూల్ హెడ్ బాయ్ వైస్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ వైస్ హెడ్ గర్ల్, గేమ్స్ కెప్టెన్, సాంస్కృతిక కెప్టెన్,గంగా యమునా, కృష్ణ, గోదావరి సమూహంకి చెంధిన కెప్టెన్, వైస్ కెప్టెన్‌లని ఎన్నుకోవడానికి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఎన్నికలలో ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టరు హరికృష్ణ మట్లాడుతు ఇలాంటి ఎన్నికలు విద్యార్థుల్లో ఎన్నికల పట్ల అవగాహనని,పోటీ తత్వాన్నీ పెంపోధించుకోని నాయకత్వ లక్షణాలను అలవరుచుకుంటారని తెలియ చేసారు. అనంతరం పోటిల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహం అంధించిన విద్యార్థుల తల్లి తండ్రులకి శుభకాంక్షలు తెలియ చేసారు. ఈ విద్యార్థి ఎన్నికలు నిజమైన ఎన్నికలని తలపించేలా ఉన్నాయని పెర్కొన్నరు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందనికి పాఠశాల యజమాన్యం అభినందనలు తెలియ చేసారు.

# సింగర్ గసికంటి కుమారుకు ఘన సన్మానం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన సింగర్ గసికంటి కుమార్ ఎన్నో పాటలు రాస్తూ, పాడుతూ రాణిస్తున్నారు. కుమార్ ఇటీవల దేవత మూర్తి మావురాల ఎల్లమ్మ బోనాలపై పాటలు పాడుతూ ప్రముఖ సింగర్ మంగ్లీతో కలిసి పాడుతూ చేసిన వీడియో ప్రముఖంగా వైరల్ అయింది. మంగ్లీతో పాటు గసికంటి కుమార్ అద్భుతంగా పాడి ఆమెతోపాటు నృత్యం చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కొండగట్టు చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి గసికంటి కుమారును ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. సింగర్‌గా, రచయితగా కుమార్ అద్భుతంగా రానించడం చొప్పదండి మండలానికి జిల్లాకు గర్వకారణం అన్నారు. కళా రంగంలో ఆయన ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రముఖ సినీ గాయని మంగ్లీతో పాడి నృత్యం చేసిన మావురల ఎల్లమ్మ బోనాల వీడియో సాంగ్ ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన పాటలు రాస్తూ,పాడుతూ గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ కొత్తూరి మహేష్,ముద్దం తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి, పెరుమండ్ల గంగయ్య, వొళ్లల కృష్ణ హరి, మునిగాల సుధాకర్, ముద్దసాని గంగన్న, రవీందర్, చందు, అనిల్, జనార్ధన్, పాషా, కొట్టే అశోక్,చీకట్ల కుమారస్వామి, కుందేళ్ళ బాలకిషన్, కళ్లెం రవీందర్ రెడ్డి, బుస భీమన్న, మామిడి శ్రావణ్, ఈర్ల కుమార్, పరుశరామ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సింగసాని ఓదేలు, దీకొండ రాజు, మా ఊరం రాములు, పొగాకుల లచ్చన్న, అయితరవేణి మల్లేష్, రమణ సాయి, సాగర్ పాల్గొన్నారు.

# రోడ్డు పై కేజీ వీల్స్ ట్రాక్టర్లు తిరగకుండా చూడాలి

## - ఎంపిడివో కొప్పుల శ్రీనివాస్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గ్రామాల్లో రోడ్డుపై ట్రాక్టర్ కేజీ వీల్స్ తిరగకుండా దృష్టి సారించాలని ఎంపిడిఓ శ్రీనివాస్ పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదికలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలంలో వీధులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ తయారీ, ప్రతీ శుక్రవారం డ్రైడే కార్యకలాపాలు, వాటర్ ట్యాంకుల శుభ్రపరచడం వంటి కార్యకలాపాలు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు, వనమహోత్సవం గుంతలు వేయడం, నాటడం, డ్రైనేజీ ముగింపు ఇంకుడు గుంతలపై సమావేశంలో చర్చించారు. ఉపాధి హామీ పనుల పురోగతిపై ఆరా తీశారు. సమావేశంలో ఎంపిఓ ఫయాజ్, ఏపీఓ రమేష్ బాబు, ఈసి రాజయ్య, టిఎలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బదిలీ వెళుతున్న అధికారిణికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఫైనాన్స్ విభాగంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, రామగుండం-2 ఏరియాకు బదిలీ పై వెళ్తున్న ఎన్.శిరీష ను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గురువారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. అలాగే రామగుండం-3 ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా పదవీ బాధ్యతలను స్వీకరించిన సి.జె.సురేఖ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురామ్, అధికారులు విక్రమ్, శ్రీహర్ష, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన ముద్రవేణి నరేష్ (34)అనే వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు ఎలిగేడు ఏఎస్ఐ రామచంద్రం తెలిపారు ఆయన తెలిపిన వివరాల మేరకు గత కొన్నేళ్లుగా మద్యానికి బానిసైన నరేష్ ఈనెల 15న గ్రామ సమీపంలోని కోమటికుంటవద్ద మద్యం తాగిన మత్తులో గడ్డి మందు తాగాడు. ఈ విషయాన్ని తన భార్య కు ఫోన్ చేసి తెలపడంతో వెంటనే వచ్చి కుటుంబ సభ్యుల సహాయంతో అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. అతనికి భార్య లావణ్య, కొడుకు రిషిత్ (4) ఉన్నారు. మృతుని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# కేసీఆర్ పాలనలో విపరీతమైన అవినీతి

## - కొరివి వేణుగోపాల్

**సూర్య కరీంనగర్ టౌన్**



9 సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విపరీతమైన అధికార దుర్వినియోగం, అవినీతి చోటుచేసుకున్నదని ప్రజామిత్ర పీడీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. ప్రజామిత్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, తాజాగా ఏసీబీ దాడుల్లో ఇంజనీర్ ఇన్‌చీఫ్ సి. మురళీధర్ రావు వద్ద రూ.500 కోట్ల అక్రమ ఆస్తులు వెలుగులోకి వచ్చాయని, గతంలో హరి రామ్ నాయక్, నూనె శ్రీధర్ లాంటి అధికారుల వద్ద కూడా వేల కోట్ల ఆస్తులు బయట పడినట్లు గుర్తు చేశారు. ధరణి,111 జీవో వ్యవహారాల్లో వేల కోట్ల అవినీతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా వ్యాఖ్యానించారని, కానీ కేసీఆర్ కుటుంబ సభ్యులు, మాజీ మంత్రుల అవినీతి విషయమై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ అవినీతిపరులపై తక్షణమే దర్యాప్తు జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిగిరి శ్రీధర్,కొంపెల్లి రవీందర్,గాజం నరేందర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. అందులో భాగంగానే బొల్లం శ్రీనివాస్ ఇంటిని సందర్శించి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడంతో కొండపల్కల గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షునిగా కొనసాగుతున్న బొల్లం శ్రీనివాస్ ను ఆ పార్టీ సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే రాక ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బొల్లం శ్రీనివాస్ కు పూర్తి భరోసా ఇచ్చారు. నిరుపేదలే ప్రాతిపదికగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని చెప్పారు. అందులో భాగంగానే బొల్లం శ్రీనివాస్ కు ఇల్లు మంజూరు చేశామని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారైనప్పటికీ ఇందిరమ్మ ఇంటికి అర్హుడు



కావడం వల్లనే అతనికి ఇల్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే చెప్పారు. శ్రీనివాస్ మాదిరిగా బీఆర్ఎస్ తోపాటు ఇతర పార్టీలకు చెందిన 270 మందికి ఈ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వమని, నిరుపేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పారు. పార్టీలు శాశ్వతం కాదని, మానవత్వమే ముఖ్యమని డాక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడనైనప్పటికీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదరించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని కొనియాడారు. ఇల్లు నిర్మాణం కొనసాగుతోందని, తొలి దఫా బిల్లు కింద లక్ష రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు ఆయన చెప్పారు. తనకు సహరిస్తున్న ఎమ్మెల్యేకు, పార్టీ స్థానిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య,నల్లగొండ రాములు, మాడ తిరుపతిరెడ్డి, దూలం వీరస్వామి, కొండ్ర సురేష్, బండి సంపత్, శ్రీనివాస్ రెడ్డి, పి.మొగిలి, కదారి ప్రభాకర్,ఆర్ శ్రీనివాస్ రెడ్డి, మదుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, కనకం కుమార్,సాయిరి దేవయ్య, కె.చిరంజీవి తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రిని సన్మానించిన తక్కల్లపల్లి పద్మశాలిలు

**సూర్య - కథలాపూర్**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కరీంనగర్ లోని ఆయన నివాసంలో గురు వారం తక్కళ్ళపల్లి పద్మశాలి సంఘం సభ్యులు శాలువ తో ఘనంగా సన్మానించారు. గ్రామంలో పద్మశాలి సంఘ భవనంకు, గ్రామంలో అంతర్గత సి సి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు జిల్లా సత్య నారాయణ కోరగా సహాయ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుందారపు అశోక్, చిలకమర్రి శంకర్, తోట రవీందర్, రంగు గంగారాం, డాక్టర్ కొక్కుల రాజు, కుందారపు మహేష్ ఉన్నారు.



## వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ కమిటీ సమావేశం

**సూర్య, హుజూరాబాద్**



హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ , డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ... ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు సమయపాలన పాటించాలని ఉదయం 9 నుండి 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆరోగ్య మహిళ శుక్రవారం సభలను నిర్వహించి మహిళలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ఆస్పత్రులలో గర్భిణీ స్త్రీలకు అన్ని సౌకర్యాలు కల్పించామని అన్ని రకాల ప్రసవ సంబంధించిన సేవలు అందుతాయని వినియోగించుకోవాలని అన్నారు. ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... 24 గంటలు అందుబాటులో ఉంటానని గర్భిణీ స్త్రీలందరికి మా ఆసుపత్రిలో ప్రసవానికి సంబంధించిన సేవలు అందిస్తామని వైద్యాధికారులు వైద్య సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసి ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి , అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధ రాజేంద్ర డిఐఓ డాక్టర్ సాజిదా, పిఓ ఎన్సిడి డాక్టర్ విప్లవ శ్రీ ,పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జువేరియా పిఓఎన్ హెచ్ఎం స్వామి వైద్యాధికారులు డాక్టర్ వరుణ డాక్టర్ తులసీదాస్ డాక్టర్ మధుకర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ పల్లె దవాఖాన వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు




## సెస్ అవినీతిపై విచారణ చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సెస్ అవినీతి బాగోతంపై స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ స్పందించాలంటూ ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సెస్ అవినీతిపై గత కొద్ది రోజులుగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావుపై అనేక అవినీతి ఆరోపణలు వస్తుండగా ఇంతవరకు ప్రభుత్వ పరంగాకాని,స్థానిక శాసన సభ్యులు కేటీఆర్ స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. సెస్ అవినీతి కథనాలపై స్పందించి ప్రభుత్వం అధికారుల,నాయకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని,స్థానిక నేతన్నల నుండి బ్లాక్ బిల్లింగ్ ను రద్దు చేయిస్తామని దాదాపు 30 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు సెస్ డైరెక్టర్ పై ఆరోపణలు వచ్చాయని,అట్టి బ్లాక్ బిల్లింగ్ రద్దు చేయకపోవడాన్ని నేతన్నలు నిలదీయగా ఒక్కడినే ఆ డబ్బు తీసుకోలేదని డైరెక్టర్ లందరూ తీసుకున్నారని,ఇట్టి విషయాన్ని డైరెక్టర్లు ఎవరు ఖండించకపోవడం అనుమానాలకు తావిస్తుందని, ఇట్టి అవినీతిపై విచారణ జరిపి నిగ్గు తేల్చాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. సెస్ అవినీతిపై స్పందించకుంటే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు న్యూ నాయకులు గుజ్జ దేవదాస్,ఆకలి సత్తయ్య, దాసరి పందు,ఎల్ మల్లారెడ్డి,కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి

**సూర్య మల్యాల**

మండలంలోని లంబాడి పల్లి గ్రామానికి చెందిన మార్కం దేయ పద్మశాలి సేవా సంఘం సభ్యులు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేడిపల్లి సత్యం ను కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం సంఘ నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే స్థానికులంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామి ఇచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వేముల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి పెంట రమేష్ కోశాధికారి వేముల మల్లేశం జిల్లా కార్యవర్గ సభ్యులు పెంట సుధాకర్ మల్లేశం పెంట శ్రీధర్ వేముల సతీష్ వేముల రాజు వేముల అనిల్ సాయి ప్రసాద్ చంద్రశేఖర్ నాయకులు మిల్కూరి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహిళకు రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రానికి చెందిన ఎండి సన అనే మహిళ రక్తహీనత తో బాధపడుతూ జగిత్యాలోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మహిళకు ఓ పాజిటివ్ రక్తం కావాలని డాక్టర్ కుటుంబ సభ్యులకు తెలుపగా వారు మల్యాల మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు సంప్రదించటంతో రామాంజనేయులు ముత్యంపేట గ్రామానికి చెందిన బాల శ్రీకాంత్ అనే యువకుడు కి ఫోన్ చేసి అడగడంతో శ్రీకాంత్ వెంటనే స్పందించి జగిత్యాల లోని హాస్పిటల్ కి వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నట్లు దూడం రామాంజనేయులు తెలిపారు

## బిజెపికి గౌతం రెడ్డి రాజీనామా

**సూర్య, హుజూరాబాద్**



పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలతో హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మాడ గౌతం రెడ్డి పార్టీకి, తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 2022 నుండి భారతీయ జనతా పార్టీలో పనిచేస్తున్నప్పటికి, ప్రస్తుత పరిస్థితులతో భారతీయ జనత పార్టీలో నెలకొన్న అంతర్గత పోరు, ఆదిపత్య పోరుతో మాజీ మంత్రి, ప్రస్తుత ఎంపి ఈటల రాజేందర్ వర్గాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ప్రణాళిక ప్రకారం ఈటల వర్గానికి ఇబ్బందులు కలిగిస్తూ, అనవి వేస్తూ అవమానాలు పెడుతూ ఉండడం వల్ల మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

## రామగుండం నగరంలో పర్యటించిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్, ఎన్.సి.పి కన్సల్టెంట్ బృందం

**సూర్య-గోదావరిఖని:**



పురపాలక పరిపాలనా శాఖ ఆదేశాలతో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్, ఎన్.సి.పి కన్సల్టెంట్ బృందం రామగుండం నగరంలో గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రాముని గుండాల కొండపై స్కై వే, రింగు రోడ్డు, రోడ్లు, భవనాలు, ఇతర నిర్మాణాల కోసం ఉపయోగించడానికి స్థలాన్ని సిద్ధం చేసే ప్రక్రియ బండ్ డెవలప్మెంట్ తదితర ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయి. క్షేత్ర పర్యటనలో భాగంగా ఈ బృందం రామగుండం రైల్వే స్టేషన్, రాముని గుండాలు, నిర్మాణ%శీ% లో ఉన్న విఠల్ నగర్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ , పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్ అండ్ షాపింగ్ కా%శీ%ప్లెక్స్, లక్ష్మీ నగర్ ఐడీఎస్ఎంటి షాపింగ్ కా%శీ%ప్లెక్స్ లను సందర్శించారు. ఈ బృందంలో ఎన్.సి.పి కన్సల్టెంట్ సభ్యులు ప్రదీప్, చందన, బాబాజీ, వంశీ, ఉమర్ ఉండగా రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శాంతి స్వరూప్, ఎస్.కె.అసోసియేట్స్ ప్రతినిధి కొండల్ రెడ్డి వారి వెంట ఉండి పనుల ప్రాధాన్యతను ప్రత్యక్షంగా వివరించారు.

## ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటీ %ు% పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన మేదగోని సతీష్ కి రూ.90,000/- ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. మేదగోని సతీష్ గారికి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన ఎల్ఓసీ ని నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి రూ.90 వేల మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసీ మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## తక్కల్లపల్లిలో సి సి రోడ్డుకు భూమి పూజ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో సి ఆర్ ఆర్ నిధులతో సి సి రోడ్డు,మురికి కాలువ నిర్మాణ పనులకు గురు వారం మండల బి సి సెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నిదుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దమ్మ తిరుపతి రెడ్డి, రాజ గంగారాం, మోహన్, సాయాబు తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# ఆషాడంలో గోరింటాకు పై పద్మ శాలి యువతుల సందడే సందడి

### -గోరింటాకు తో అందం. ఆరోగ్యం...! - పద్మశాలి మహిళ ఉపాధ్యక్షురాలు మ్యాతరి సుజాత శ్రీనివాస్

**సూర్య ఎల్లారెడ్డి**

అనేక ప్రత్యేకతలు వున్న ఆషాడ మాసంలో సాంప్రదాయం ను గౌరవించే మహిళలు ప్రత్యేకంగా అందం, ఆరోగ్యాన్నిచ్చే గోరింటాకు ను పెట్టుకోవడానికి ఆసక్తి చూపుతారు. వేసవి కాలం తర్వాత వచ్చే ఆషాడ మాసం కు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ మాసంలోనే వారాహి ఉత్సవాలు, బోనాల పండుగలు, తొలి ఏకాదశి, నీ పురస్కరించుకొని గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ మందిరంలో పద్మశాలి మహిళలు యువతులు ఏర్పాటుచేసిన గోరింటాకు కార్యక్రమం కు పద్మశాలి మహిళలు యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు, కొంతమంది మహిళలు మైదాకు వనంలోకి వెళ్లి ఆకులు తీసుకొచ్చి మార్కండేయ మందిరంలో ఆ కార్యక్రమాన్ని అందజేయ్యగా మిగతా పద్మశాలి మహిళలు యువతులు దానిని రోట్లోలో నూరి అందరూ చేతులకు కాళ్లకు గోరింటాకు ను పెట్టుకున్నారు , ఆషాడం వచ్చిందంటే, ఆడవాళ్ళ చేతులు ముఖ్యంగా ముత్తైదువులు, యువతులు, బాలికలు గోరింటాకు పెట్టుకోవ దంతో అందంగా ఎర్రగా కనబడతాయి. దీనిని మెహందీ గా, తెలంగాణ ప్రాంత మహిళలు చేతులకు కాళ్లకు గోరింటాకు





పెట్టుకోవడం అనవాయితీగా వస్తుంది. అనాదిగా అషాడ మాసంలో ఆడవాళ్ళు గోరింటాకు పెట్టుకోవడం. ఇది ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగపడుతుంది. ఇంతేకాక అందంగా కనబడుతుంది. ఆషాడం వచ్చిందంటే తమ పరిసరాల్లో ఉన్న గోరింటాకు (మైదాకు) చెట్టు నుండి ఆకులు తెంపి, దానిని రోలులో దంచి మెత్తగా అయిన తర్వాత చేతులకు కాళ్లకు పెట్టుకుంటారు. పలు ప్రాంతాల్లో మహిళలంతా కలిసి గోరింటాకును పెట్టుకొని పండుగగా జరుపుకోవడం అలవాటు. ఈ ఆషాడంలో గోరింటాకు తో మహిళలకు అనేక ఉపయోగాలు ఉన్నాయని పద్మశాలి మండల ఉపాధ్యక్షురాలు మ్యాథరి సుజాత శ్రీనివాస్ ,సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ గోరింటాకు తో ఔషధ గుణాలు కలిగిన గోరింటాకును పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉన్న ఉష్ణాన్ని తొలగిస్తుందని దీనితోపాటు వాతాన్ని కూడా తగ్గిస్తుంది. పూర్వం మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో ఆషాడ మాసంలో ఎక్కువగా పొలంలో పనిచేస్తుండడంతో వారి పాదాలు బురదతో నిండిపోయి ఉండటం వల్ల కాళ్లలో, గోర్లలో చేరి ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం. ఉంటుందని. గోరింటాకు పెట్టుకోవడం వల్ల చర్మ సంబంధ వ్యాధులు రాకుండా ఉంటాయి. అరికాలుకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. ఈ " కారణంగా గోరింటాకును పలు ప్రాంతాల్లో ఆడవారితో పాటు మగవారు కూడా అరికాలికి పెట్టుకుంటారు. చాలామంది మహిళలు గోరింటాకును తలపైన వెంట్రుకలకు పెట్టుకుంటారు. దీనివల్ల వెంట్రుకల కుదుళ్ళు గట్టిపడతాయని తలకు ఎలాంటి ఇబ్బంది పెట్టే సూక్ష్మక్రిములు ఉండవని తలనొప్పి కూడా రాదని అన్నారు,ఆషాడ మాసంలో గోరింటాను. పెట్టుకొని చేతులు ఉండవని అన్నారు.గోరింటాకు మహిళలకు చాలా ఇష్టం ఆషాడ మాసంలో తప్పనిసరిగా ప్రతి మహిళ, యువతులు, చిన్నపిల్లలు, చేతులకు కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ అని దానివల్ల ఆరోగ్యం అందం వస్తుందని ఇది మహిళలకు ఇష్టమని పేర్కొన్నారు ఆషాడం గోరింటాకు ప్రోగ్రాంలో పద్మశాలి మహిళలు యువతులు బాలికలు తదితరులు సందడే సందడి చేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల పురోగతి భూభారతి ఫీల్డ్ వెరిఫికేషన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లో గురువారం రోజున జిల్లా కలెక్టర్ పర్యటించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కమ్మాజీ వాడి శివారులో భూభారతి దరఖాస్తు ఫీల్డ్ వెరిఫికేషన్ పరిశీలించారు. వజ్జపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించి లబ్దిదారులతో చర్చించడం జరిగింది.సానిటేషన్ పరిశీలించి సూచనలు చేయడం జరిగింది తర్వాత పద్మాజీ వాడి ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కను నాటారు విద్యార్థులతో ముచ్చటించి ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థుల సన్మానించడం జరిగింది.మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పంచాయతీ నర్సరీ మొక్కల పంపిణీ తీరును తనిఖీ చేయడం జరిగింది తర్వాత సదాశివ నగర్ గ్రామ పరిధిలో వర్షపు నీటి సంరక్షణ కుంట వద్ద మొక్కలు నాటారు వర్షపు నీటి సంరక్షణ వలన భూగర్భ జలాలు మరియు జీవ వైవిధ్యం పెరుగుదలకు దోహదపడతాయని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ జిల్లా పంచాయతీ అధికారి మురళి జిల్లా హౌసింగ్ విజయ పాల్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ హైస్కూల్ లో.. ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్

### - విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన

**సూర్య గంభీరావుపేట**

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈవై స్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్ లో భాగం గా ఒక రోజు ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు బ్యాంకింగ్ వ్యవస్థ , వ్యాపార రంగం, ఆర్థిక లావాదేవీలు, ఇన్సూరెన్స్, ఎటిఎం సర్వీసుల సేవలు, నగదు రహిత లావా దేవీలు తదితర అంశాలపైనా స్టాల్స్ ఏర్పాటు చేసి సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాపులో విద్యార్థులు స్వయంగ పాల్గొని వివిధ రకాల వ్యాపార లావాదేవీలను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ స్టాల్స్ ని ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, ప్రదానోపాధ్యాయురాలు కే. పద్మాదేవి ఉపాధ్యాయులు అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు సందర్శించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజుగురు హిరేమత్, దూరంగ్ బోస్ మల్లిక్, మహేందర్ లంక, క్లస్టర్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**

అంతర్జాతీయ న్యాయ దినోత్స వాన్ని పురస్కరిం చుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ హాల్ లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కోర్ట్ హాల్ లో న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి/జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ నారం తో కేక్ కట్ చేయించి,న్యాయ రంగంలోని వారి సేవలను గుర్తిస్తూ న్యాయమూర్తినీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్(PP)ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి,కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి,కోశాధికారి నల్ల గంగాధర్, గుంటుక సురేష్ బాబు,పోతని ప్రవీణ్, మంచాల జగన్,గుంటుక మహేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్,కార్యదర్శి కొంపెల్లి సురేష్ ,న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.న్యాయవ్యవస్థ సమాజా నికి అండగా నిలుస్తున్న నేపథ్యంలో,న్యాయమూర్తులు, న్యాయవాదుల సేవ లను స్మరించుకుంటూ ఈ దినోత్స వాన్ని నిర్వహించడం.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణం లోని గుడేటి కాపు సంఘ భవనంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొరవ తో మంజూరైన 144 ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులకు అందజేశా రు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన లబ్ధిదా రులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ప్యాక్స్ ఎఫ్ పి ఓ గా గుర్తింపుకు కృషి సిబ్బంది కి సన్మానం

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట ప్యాక్స్ ను ఎఫ్ పి ఓ రైతు ఉత్పత్తి సంస్థగా గుర్తింపు కు కృషి చేసిన సిఇఓ చిట్టీ రవీందర్ రెడి సిబ్బందిని ప్యాక్స్ ఇంచార్జి చైర్మన్ గొడుగు తిరుపతి అభినందించి,శాలువా లు కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ పి ఓ ద్వారా రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రైస్ మిల్లులు, శీతల గిడ్డంగులు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి రైతు ఆర్థికంగా ఎదగడానికిఎఫ్ పి ఓ దోహదపడుతుందని తెలిపారు. రైతులంద రూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సిఇఓ చిట్టీ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు గజ్జల సత్తయ్య, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షునికి రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకుల సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా భారీ మెజారి టీతో రెండవ సారి గెలు పొందిన చీటి శ్రీనివాసరావును తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియే షన్ రాష్ట్ర కమిటీ భాద్యులు గంద్ర రాజేందర్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా శాలువా కప్పి తమ యూనియన్ డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్య క్షులు గాలి పెల్లి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, ఉపాధ్యక్షులు రాలు అర్చన కుమారి, అసోసియేట్ -1 అధ్యక్షులు కట్ట విష్ణు, అసోసియేట్ -2 అధ్యక్షులు ధూస రాజశేఖర్.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### - 3 సెల్ ఫోన్లు, 9 ద్విచక్ర వాహనాలు 8,903 రూపాయల నగదు, సీజ్.

**సూర్య, నాగిరెడ్డిపేట్**

పక్కా సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరం పై దాడి చేసి ముగ్గురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 8,903 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ధర్మ రెడ్డి గ్రామ శివారులో గురువారం పేకాట స్థావరం పై దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో ముగ్గురు పేకాట రాయుళ్లు పట్టుబడగా మరికొందరు పరారీ అయ్యారు. పట్టుబడ్డ వారి వద్ద నుంచి 3 సెల్ ఫోన్లు, 9 ద్విచక్ర వాహనాలు రూ 8,903 రూపాయల నగదు, సీజ్ చేసి పేకాటరాయుళ్లను నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల వేములవాడ శాభాష్‌పల్లి బ్రిడ్జిపై దారుణ రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అంబటి వెంకటేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.మృతుడు వేముల వాడలోని భవంతరావు నగర్‌కు చెందినవాడు. టిఫిన్ సెంటర్‌లో కూలీగా పని చేస్తున్న ఆయన ద్విచక్ర వాహనంపై శాబాష్ పల్లి బ్రిడ్జి నుంచి వేములవాడ వైపు వస్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలింపు కొనసాగుతోంది. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.వెంకటేష్ మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నీరా పాయింట్ కలేనా !

## - పల్లెల్లో ఏరులై పారుతున్న కల్తీకల్లు

**సూర్య -బాన్సువాడ.**

కల్తీ కల్లు అరికట్టడానికి, స్వచ్ఛమైన కల్లు (నీరాను ) ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలు రాయితీలను కల్పిస్తుంది. పట్టణాల్లో నీరా పాయింట్లు ఏర్పాటుకు సన్నాహాలు కూడా జరుగుతున్నాయి. ఈతవనాలు పెంచుకున్నాను, అమ్ముకోవడానికి అధికారి కంగా అనుమతి ఇవ్వమని ఒక గీత కార్మికుడు విజ్ఞప్తి చేస్తున్న, నిబంధనలకు విరుద్ధమంటూ లైసెన్స్ ఇవ్వలేమంటూ అధికారులు మొండిచేయి చూపుతున్నారు. బాన్సువాడ మండల మొగులాన్ పల్లి శివారులో విట్టల్ గౌడ్ అనే గీత కార్మికులు తన స్వంత వ్యవసాయ భూమిలో 15 సంవత్సరాల క్రితం 1200 ఈత చెట్లను నాటారు. సొంత ఖర్చుతో 700 చెట్లు, ప్రభుత్వం 500 చెట్లను మంజూరు చేయడంతో అప్పట్లో ఈతవనాలను నాటి, నేటి వరకు సంరక్షించు కుంటూ వచ్చారు. ప్రస్తుతం ఈత వనాలు ఈతకు అనుకూలంగా మారాయి. బాన్సువాడ శివారు ప్రాంతంలో అక్కడక్కడ ఈత చెట్లు తప్ప, పెద్ద ఎత్తున ఈత వనాలు లేవు. విటల్ గౌడ్ నాటిన 1200 చెట్లు ఒకేచోటదర్శనమిస్తున్నఅధికారులుచలించడం లేదు. ఈ ప్రాంతంలో కల్లుగీత సొసైటీ ఉంది కాబట్టి, ప్రత్యేకంగా లైసెన్స్ ఇవ్వలేమని తేల్చి చెప్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో నీరా పాయింట్ కలేనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### పల్లెల్లో కల్తీ కల్లు ..

గ్రామీణ ప్రాంతాల్లో కల్తీకల్లు నిస్సందేహంగా ఏరులై పారు తుంది.కాయకష్టం చేసుకునే సగటు మనిషి కష్టాన్ని మర్చిపోవడానికి కల్లు సేవిస్తూ



ఉంటారు. అరికట్టాల్సిన అధికారులే ప్రోత్సహిస్తున్నారు. ప్రతి గ్రామంలో కల్లు దుకాణాలు ఉన్నాయి. ఎక్కడ కూడా స్వచ్ఛమైన కల్లు దొరకని పరిస్థితి నెలకొంది. నిషేధిత అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు వినియోగించి కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారు. ఈ కల్లు తాగి బానిసగా మారి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. మరి కొందరు దీర్ఘకాలిక వ్యాధి బారిన పడుతున్నారు. అయినా కల్తీ కల్లు తయారీకి మాత్రం అడ్డుకట్ట పడతలేదు. కల్లు బాధితులు సైతం కల్తీ కల్లుకు బానిసై,స్వచ్ఛమైన కల్లు వైపు మొగ్గు చూపడం లేదు.కల్తీ కల్లు తయారీలో ముస్తేదారులు సిండికేట్లుగా మారి కల్లు ఎక్కువగా విక్రయించాలానే దురుద్దేశంతో మోతాదుకు మించి మత్తుపదార్థాలు కలుపు తుండడంతో పలువురు ప్రాణాల మీదికి వచ్చిన సందర్భాలున్నాయి. గతంలో బాన్సువాడ, ఎల్లారెడ్డిలో కల్తీకల్లు తాగి 100 మంది వరకు ఆసుపత్రి పాలయ్యారు. అప్పట్లో కల్లు దుకా ణాల్లో తనిఖీలు చేసి హడావుడి చేసిన ఎక్సైజ్ అధికారులు ఆ తరువాత పట్టించుకోవడం లేదు. ఫలితంగా కల్తీకల్లు తయారీ యథేచ్ఛగా సాగుతోంది. ముఖ్యంగా ప్రాణాలకు అత్యంత ప్రమాదకరమైన



అల్ప్రాజోలం, క్లోరో హైడ్రేట్, యూరియా, షాక్రిన్ తదితర రసాయనాలను కలిపి కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారు. దీనికి బానిసలుగా మారిన వారికి దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమి స్తున్నాయి. నరాలు, మెదడు సంబంధిత వ్యాధులతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. కల్తీ కల్లు ఘటనలు వెలుగుచూసిన ప్రతీసారి ఎక్సైజ్ అధికారులు మొక్కుబడి తనిఖీలు చేపడుతున్నారు. అనంతరం చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారు. కల్తీకల్లు దొరికినప్పుడు శాంపిళ్లలను ల్యాబ్ పంపించి, చేతులు దులుపుకుంటున్నారు...నెలవారీ మామూళ్లు.. సంబంధిత అధికారులు నెలవారి మామూలు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలకు సంబంధించి కల్లు వ్యాపారులకు ముందస్తుగానే సమాచారం ఇచ్చి జాగ్రత్త పడేలా చేస్తున్నారని విమర్శలు వెలు వెత్తుతున్నాయి.బాన్సువాడ మండలం మొగులన్ పల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మాత్రం స్వచ్ఛమైన కల్లు విక్రయిస్తానని ఎక్సైజ్ అధికారుల చుట్టూ తిరుగుతున్న లైసెన్స్ మాత్రం ఇవ్వడం లేదు .కల్తీ కల్లు విక్రయించే ముస్తేదారులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు లేకపోలేదు.కల్తీ కల్లు విక్రయించే వారికి నిబంధనలు వర్తించవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈత వనాలు పెంచుకున్న విట్టల్ గౌడ్ కు మానవతా దృక్పథంతో నైనా లైసెన్స్ మంజూరు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బావితరాల భవిష్యత్ కు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సారంగాపూర్ అర్బన్ పార్కులో అటవీశాఖ అధికారులు నిర్వహించిన 76వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని అన్నారు.మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని అటువంటి పర్యావరణం మొత్తం నేడు కాలుష్యం అవుతుందని అన్నారు.హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని ఔషాద గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని అన్నారు.కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు RSS వంటి సంస్థలు పెరుగుతున్న



జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషాద మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని,పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని పేర్కొన్నారు.అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని బావితరాలకు కాలుష్యం రహిత సమాజాన్ని అందించగలుగుతాం అన్నారు.ఈ 76వ వనమహెూత్సవం సందర్భంగా అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడలని పిలుపునిచ్చారు,ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని తెలియజేసారు.అనంతరం పాఠశాల విద్యార్థులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్ DFO , సంజయ్ FRO ,రవిమోహన్ FRO, రాధికా FRO , గ్రీన్ జనార్దన్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పుట్ట వీరేందర్, ఆనంద్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరటి పండ్లు పంపిణీ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఓదెల గ్రామానికి చెందిన ఎంబడి శ్రీకాంత్, మెట్ పల్లి గ్రామానికి చెందిన ఇనుకొండ రఘు ల జన్మదినం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థిని, విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా జన్మదినం, పెళ్లి రోజులు ఏదైనా సందర్భంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకొనుట కోసం 9908440540, 9989737010 నెంబర్లలో మమ్మల్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి, పి.ఎస్.హెచ్.ఎం వసుమతి, ఉర్దూ మీడియం హెచ్ఎం సాబాత్ సమీరా, ఉపాధ్యాయులు బాలాజీ, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు బండారి సందీప్, గంధం సుమన్, తీగల శ్రీనివాస్, మార్త రాజేష్, మధ్యాహ్న భోజనం నిర్వాహకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశం

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సమావేశం గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. సలహా సంఘం చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం కన్వీనర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ మరియు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ పి వెంకటేశ్వర్ సలహా సంఘం సభ్యులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కామారెడ్డి కి సంబంధించినటువంటి వివిధ విభాగాల అధిపతులు ,ఆర్.ఎం.ఓ.లు మరియు వైద్యులు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రెడ్ క్రాస్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ,ఐ. ఎం.ఏ. అధ్యక్షులు , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు టీ.జి.ఎం.ఎస్. ఐ .డి. ఎస్. అధికారులు ఇతర వైద్యులు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు .ఇట్టి సమావేశంలో రోగులకు అందించవలసిన సేవల గురించి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కావలసిన మరియు చేపట్టవలసిన చర్యల గురించి చర్చించడం జరిగింది. ఆసుపత్రికి అవుట్ పేషెంట్ రోగులు రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రదేశం ఇరుకుగా ఉన్నందున దీనికోసం ప్రత్యేకంగా ఒక షెడ్డు ఏర్పాటు చేయడానికి తీర్మానం చేయడం జరిగింది మరియు రోగుల నమోదు ప్రక్రియ కోసం కావలసిన కంప్యూటర్, ఇతర సామాగ్రి ఏర్పాటు చేయాలి అని తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంఘం నాయకులు మహిళా మండలి అధ్యక్షులు ఇతర సలహా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెన్నెని సుగుణ మృతికి కాంగ్రెస్ నేతల పరామర్శ

**సూర్య కరీంనగర్**



మాజీ మంత్రి మెన్నెని సత్యనారాయణ రావు సతీమణి మెన్నెని సుగుణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు హైదరాబాద్ లో గురువారం నిర్వహించబడ్డాయి. అనంతరం కాంగ్రెస్ నాయకులు బంజారా హిల్స్ రోడ్ నంబర్ 12, ఎమ్మెల్యే కాలనీ లోని ఏం ఎస్.ఆర్. నివాసానికి వెళ్లి, వారి మనుమడు టీపీసీసీ అధికార ప్రతినిధి మన్నెని రోహిత్ రావుని కలుసుకుని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ మెహమ్మద్ తాజొద్దీన్ పరామర్శించగా, ఆయనతో పాటు మహమ్మద్ అమీర్, అబ్దుల్ రహేమాన్, సిరిపురం నాగ ప్రసాద్, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి గౌడ్, సయ్యద్ ఖమరుద్దీన్, లావణ్య, చంద్రయ్య, బి. తిరుపతి గౌడ్, సత్తు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో అక్రమ ఇసుక రవాణా

## - 4 వాహనాలు స్వాధీనం, 6 మందిపై కేసు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, రెండు బొల్లెరో పికప్ వాహనాలను పోలీసులు ట్టుకున్నారు.గురువారం ఉదయం నిర్వహించిన దాడిలో వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండటాన్ని గుర్తించిన పోలీసులు, డ్రైవర్లు మరియు ఓనర్లపై కేసులు నమోదు చేశారు.నిందితులను గీకురు అజయ్ (32), గూడెల్లి అనిల్ (28), అలువల కిషన్ (37), కర్ర రాజు (25), కనకుంట్ల వినయ్ (23), బొంగోని రమేష్ (45)గా గుర్తించారు.వాహనాలు స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.